ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

కథా నిలయం
శ్రీకాకుళం

స్నేహ

జనవరి 25, 2009

39280



గాంధీ నడిచిన పుణ్యభూమి

హ్యాపీబర్త్‌డే

(2009 జనవరి -25 నుంచి
2009 జనవరి-31 వరకు)

స్ఫూర్తి
1సం॥,జనవరి-25
శ్యామల-రఘుపతి
ఆరుట్ల-రంగారెడ్డి

మేఘన
జనవరి-28
మంజుల-నాగేష్
ఆరుట్ల-రంగారెడ్డి

రాజశ్రీ (వర్ష)
7సం॥, జనవరి-25
మమత-మురళి
జమిస్తాన్‌పూర్-హైదరాబాద్

ఎం. హర్షణ్(బబ్లు)
3సం॥, జనవరి-27
నాగమణి-వెంకటనారాయణ
తిరువూరు-కృష్ణా

ఎం. కీర్తి
జనవరి
సునంద-సైదారెడ్డి
సంతోష్‌నగర్-మిర్యాలగూడ

ఎన్.దీపక్
1సం॥, జనవరి-2008
రాధ-కృష్ణ
ఉప్పల్-హైదరాబాద్

థియోడర్ హెరాల్డ్
జనవరి-27
లీలామనోహరి-హెరాల్డ్‌బాబు
ఏలూరు-ప॥గో॥

ప్రణీత్‌రెడ్డి
జనవరి
సునంద-సైదారెడ్డి
సంతోష్‌నగర్-మిర్యాలగూడ

జ్ఞానేశ్వరి
జనవరి
త్రినాథమ్మ-అప్పారావు
తుమ్మికాపల్లి-విజయనగరం

వి. సంజన
8సం॥, జనవరి-27
జమున-శివ
డోర్నకల్-వరంగల్

కె. రోహిణి
6సం॥, జనవరి-29
లక్ష్మి-శ్రీనివాస్
జ్యోతినగర్

వి. సుభాష్‌బాబు
4సం॥, జనవరి-2005
సత్యవాణి-నారాయణమూర్తి
విశాఖపట్నం

ఆర్.కీర్తిశశిరేఖ
3సం॥, జనవరి-29
భాగ్యరేఖ-సాంబశివరావు
చందర్లపాడు

లక్కి
1సం॥, జనవరి-26
లక్ష్మి-శ్రీనివాస్
జ్యోతినగర్

కె. మోహనమహీజ
1సం॥, జనవరి-26
అర్చన-రాము
చీరాల-ప్రకాశం

బి. మోహన్‌వంశీ యాదవ్
1సం॥, జనవరి-26
సునీత-శ్రీనుయాదవ్
యర్రగొండపాలెం-ప్రకాశం

వై పావని
4సం॥, జనవరి-2005
రమేష్
గాజువాక-విశాఖ

మనలో మాట

కథా నిలయం
శ్రీకాకుళం

గ్రహణం



రేపు సూర్యగ్రహణం.

ఎంత మాలావు గ్రహణమైనా కొద్ది నిమిషాలే. అవి ఇలా వస్తాయి. అలా వెళ్తాయి. సూర్యగ్రహణమైనా చంద్రగహణమైనా అంతే.

సూర్య చంద్రగ్రహణాలు నిర్ణీత వ్యవధిలోనే వస్తాయి. విశ్వాంతరాల్లో ఏ గ్రహణం ఎప్పుడు పట్టుందో శాస్త్రజ్ఞులు లెక్క కట్టగలరు. ఇహలోక గ్రహణాలంటూ కొన్ని ఉంటాయి. ఇవి రెండో రకం గ్రహణాలు పట్టాయంటే ఒక పట్టాన వదలవు. ఇవి ఎప్పుడొస్తాయో....ఎప్పుడు విడుస్తాయో తెలియదు. ఎంత పెద్ద సైంటిస్టుకయినా ఈ గ్రహణాల లెక్కలు సాధ్యం కాదు.

మన సర్కార్ వారికి చంద్ర గ్రహణం ప్రమాదం ఎలాగూ ఉంది. అది తెలిసిందే.... అలాగని సూర్య గ్రహణాలు తక్కువేమీ కాదు సుమా!...

సూరీడు.... సూర్య నారాయణ... ఇలా ఒకటి తర్వాత ఒకటిగా సూర్య గ్రహణాలు పట్టాయి. ఆ గ్రహణాల నీడలు ఇంకా తొలగిపోనే లేదు. ఈలోగా సత్యం, మైటాసులు గ్రహణాలు పట్టుకున్నాయి. వీటి నీడలు ఢిల్లీ దాకా పాకాయి... అక్కడి పాదుషాలను కంగుతిని పించాయి.

అదేమీటో గాని... అధికార కక్షకు ఆవల ఉన్నా కమలనాథులకూ గ్రహణాల బాధ తప్పలేదు. రాజస్థాన్‌లో వారికి వసుంధర రాజే గ్రహణం పట్టింది. రాజస్థానీలు ఆమె తుప్పవదలకొట్టి ఇంటికి పంపారు. కురువృద్ధుడు షెకావత్ మాత్రం ఆమెను ఇంకా వదల్లేదు. ఆమె హయాంలో గల్లంతైన ఇరవై వేల కోట్ల లెక్కలు తేల్చమని గెహ్లోట్‌ను పట్టుపట్టారు. అవినీతిపై పోరాటంలో భాగంగా తన పార్టీ ఏమనుకున్నా లోక్‌సభకు పోటీ చేసేది ఖాయమంటూ ప్రకటించారు. ప్రధాని రేసులోనూ ఉంటాననీ చూచాయగా చెప్పారు. షెకావత్ గ్రహణం అద్వానీ వైపు తరుముకొస్తుందన్నమాట. లోక్‌నాయక్‌తో కలిసి అవినీతిపై ఓహెూ పెద్ద పోరాటమే చేశానని చెప్పకొంటున్న అద్వానీ ఈ విషయంపై మాట్లాడరు. నోటికి తాళాలు వేసుకున్నారు.

రాజస్థాన్ రభసకు తోడు యుపిలో కళ్యాణ్ సింగ్ గ్రహణం పట్టింది. బిజెపి ముఖ్యమంత్రిగా ఆ రాష్ట్రాన్ని ఏలిన పెద్ద మనిషి ఆయన. తనకు అధిష్టానం ఇచ్చిన ముందస్తు బి. ఫార్మ్‌ను మీడియా ముందు ముక్కలు ముక్కలుగా చించేశారు.ఎస్‌పికి ప్రచారం చేస్తానన్నారు. సూర్య చంద్ర గ్రహణాల వల్ల ప్రమాదం అన్నది కేవలం అపోహ. రెండో రకం గ్రహణాల వల్ల మాత్రం ప్రమాదం ఖాయం.

ఈ సంచికలో....

టపా	...	2
క్రైమ్ కథ	...	3
కవిత్వమ్	...	4
చూద్దామా	...	6
విజ్ఞాన వీచిక	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
మనసా తెలుసా	...	18
ఆరోగ్యం	...	19
రుచి	...	23
కొత్త పుస్తకాలు	...	24

ఇంకా...

మంచి పుస్తకం ... 8
అమూల్య రచనల
అద్భుత సంపుటం

సినిమా ...10
తొలి ప్రయత్నం

కథ ... 20
మేడమ్ ప్రసూనాంబ

న్యాయ
సలహాలు ... 22

...ఒక్కరోజే అయినా చక్కగా వుంది

ఫైడల్ కాస్ట్రోకు లాల్ సలామ్. 1959 జనవరిలో ఏర్పడిన క్యూబా సోషలిస్ట్ రిపబ్లిక్ సారథి ఫైడల్ కాస్ట్రో అతని సహచరుడు చేగువేరాకు విప్లవాంజలి. ఆయనపై అమెరికా 60 సార్లు హత్యాయత్నానికి పాల్పడిందని తెలిసి ఒకింత ఆశ్చర్యపోయాం. ఇంకా అనేక విషయాలు అట్టమీది కథ ద్వారా తెలియచేసినందుకు ధన్యవాదాలు. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ ఏచూరి నాయకత్వంలో చైనాలో పర్యటించిన విశేషాలను వి. శ్రీనివాసరావుగారు చక్కగా తెలిపారు. దళిత సాధికారత, సాహితీ విమర్శల డిక్షనరీ పుస్తకాల పరిచయం బాగుంది.

టి. శ్రీరామమూర్తి
గాజువాక, విశాఖ.

మరిన్ని హంగులతో...

క్యూబా విప్లవ స్వర్ణోత్సవాల సందర్భంగా ఇచ్చిన కవర్ బాగుంది. సినిమా కబుర్లు ఆసక్తికరంగా వున్నాయి. కవిత్వం చాలా బాగుంది. సీత చచ్చిపోయింది కథ చదివించింది. సెంట్లమీద కాకర్లమూడి విజయ్‌గారు అందించిన విజ్ఞానవీచిక బావుంది. రావి ఆకులపై అందాలు చూసి సంతోషించాం. స్నేహ ఇకముందు కూడా మరిన్ని హంగులతో వస్తుందని ఆశిస్తూ...

ఎస్. నారాయణరావు,
పి.ఎస్.ఆర్. పురం,
గజపతినగరం.

అబ్బురపరిచిన చైనా సంగతులు

అట్టమీది కథ చదివిన తర్వాత క్యూబా విప్లవం గురించి అవగాహన కలిగింది. చుద్దామాలోని చైనా సంగతులు అబ్బురపరిచాయి. పత్రాలపై ప్రకృతి చూశాం. ఆ బొమ్మలన్నీ ఆహ్లాదకరంగా ఉన్నాయి. సువాసనలు కూడా ఆత్మవిశ్వాసాన్ని పెంచేవిగా వున్నాయని విజ్ఞాన వీచిక ద్వారా గ్రహించాము. క్యాంపస్ చాట్ విభిన్నంగా ఆకర్షింపచేసింది. బాలనేస్తాలులో కనిపించాయా అనే అంశం మాకెంతో నచ్చింది. ఆరోగ్యం శీర్షిక ఎంతో ఉపయోగకరంగా వుంది! మనలో మాటలో 'అమ్మో.. సంక్రాంతి'లో వాస్తవ విషయాలను ఉదహరించారు.

నేమాన సుభాష్ చంద్రబోస్,
ఇలిసిపురం జంక్షన్.

కథ నడిపిన తీరు బావుంది

అట్టమీది కథలో క్యూబా విప్లవంలో స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన కాస్ట్రో గురించి చాలా విషయాలు తెలియజేశారు. చూద్దామాలో చైనాలో ఒకరోజు చాలా బాగుంది. భూకంపంలో అనేక మంది బలైపోయారు. ఎప్పటికీ మరువలేని చేదు అనుభవమిది. అంతేకాకుండా కమ్యూనిస్టు పార్టీ చాలా సహాయం చేసి ప్రజలను ఆదుకుంది. ఈశీర్షిక చదువుతుంటే ఆ ప్రదేశంలో జరిగిన సంఘటనలు ఇప్పుడే జరుగుతున్నట్లు అనిపించింది. క్రైం కథలో జోతిష్యులు చేసే మోసాల గురించి తెలిపారు. సీత చచ్చిపోయింది' కథ చదివిన తర్వాత భార్యాభర్తల మధ్య ప్రేమ, అభిమానం, నమ్మకం ఉండాలి కానీ, అనుమానం ఉండకూడదనిపించింది. ఈతీరులో కథ నడిపించిన సరిదే నాగేశ్వరరావు గార్కి అభినందనలు. పత్రాలపై ప్రకృతిలో రావి ఆకులపై గ్రీటింగులు చూసిన తర్వాత శుభాకాంక్షలు ఇలా చెప్పుకుంటే బాగుంటుందనిపించింది. ఆ డిజైన్లు కూడా చూడచక్కగా ఉన్నాయి. మనలో మాట వాస్తవాలను తెలిపేదిగా ఉంది.

అనుపోజు సంతోషి నాగరాజు,
రాజీవ్ కాలనీ, విజయనగరం.

ఏం న్యాయం?

మనుషులను చీదరించుకుని, జంతువులను పూజించే మత విశ్వాసాలు, మూఢ నమ్మకాలు ఎన్నో మన చుట్టూ



వున్నాయి. పశ్చిమగోదావరి జిల్లా సిద్ధాంతం ఊరిలో జరిగిన పంది దైవం సంఘటనపై మనలో మాట సమాచారం విజ్ఞానదాయకంగా వుంది. పందికి గౌరవం దాని యజమానికి అవమానం. ఏం న్యాయమండీ. ఈ విషయాన్ని చక్కగా వివరించారు.

టి. శ్రీరామమూర్తి, గాజువాక,
విశాఖ.

వంటకాలు కమ్మన

వంకాయ ఊరగాయ, చింతకాయ, దోసకాయ, కందిపప్పు పచ్చడి, చిన్న ఉసిరి పచ్చడి అన్నీ కమ్మనే. కార్బన్ డయాక్సైడ్ పీల్చుకునే శిలలను ప్రపంచం అంతా పంచితే జీవరాశి హాయిగా బతుకుతుంది. ఆగ్రా, యమున, రాయ్‌ఫుడ్, రాజమందిరం, దివాని భాగ్, దివాని ఆమ్, మచ్చీ భవన్ అన్నీ అద్భుతంగా వున్నాయి.

వాస్తు రామచంద్ర,
రాంజీనగర్, నెల్లూరు.



క్రైమ్ కథ

రివర్స్‌గేర్

యర్నాగుల సుధాకరరావు

హౌరామెయిల్ ఫాస్టుగా పోతున్నదల్లా ఒకింత స్లో అయ్యింది. భువనేశ్వర్ స్టేషన్ కొద్దిదూరంలోఉంది. తన బ్యాగ్ పట్టుకుని మెల్లగా వెడుతున్న ట్రయిన్‌లోంచి దిగాడు బిక్రమ్‌పండా. ఆవెంటనే పట్టాలుపక్కనే నడుచుకుంటూ పోతుండగానే మెయిల్ స్పీడు అందుకుంది. చీకట్లో సన్నని బాట మీదుగా నడుస్తున్నవాడల్లా ఒక్కసారి ఆగాడు. చీకట్లో నక్కల కళ్లు మెరవసాగాయి. వెంటనే పెన్ టార్చి తీసి అటుగా ఫోకస్ చేశాడు. ఒక సూట్‌కేసును అవి పీక్కుని తినాలనుకుంటున్నాయి. ఆశ్చర్యపోయాడు. సూట్‌కేసును తినాలనుకోవడమేమిటో అర్థంకాలేదు. ట్రయిన్‌లో అడుక్కుతినేవారు పాడయిపోయిన సూట్‌కేసులో చినిగిన దుస్తులు వంటివి పెట్టుకుని ట్రయిన్ ఎక్కితే కోపిష్టి టిటిఇలు వాటిని కాలితో తన్నేస్తుంటారు. అలాంటి పనికిమాలిన సూట్‌కేసు అనుకుని ముందుకు సాగిపోయాడు. కొద్దిదూరం వెళ్లేసరికి ఏదో అనుమానం వచ్చి వెంటనే వెనక్కి వచ్చాడు. నాలుగు నక్కలు వాటి పంటి శక్తిమేరకు పీకుతూనే ఉన్నాయి. వాటిని అదలించి సూట్‌కేసు అందుకున్నాడు.

బరువుగా ఉంది. మాంసం కుళ్లిన వాసన కొద్దిగా వస్తోంది. ఏదైనా శవం పెట్టెలో ఉందా? తను చేస్తుంది పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం. నాకెందుకులే అనుకుంటే సరేసరి. లేకుంటే దీని సంగతి ఏమిటో చూడవచ్చనుకుని తిన్నగా బ్యాగ్ మోసుకుని సిటీ సరిహద్దుల్లోకి వచ్చాడు. రోడ్డుమీద లైట్‌కింద ఆ సూట్‌కేసును ఓపెన్‌చేశాడు. ప్లాస్టిక్ కవర్‌లోచుట్టిన కుక్కశవం ఉంది. అది కుళ్లిన వాసన వస్తోంది. ఆకవర్‌మీద రూసి-4 అని ఉంది. సరిగ్గా అప్పుడే తాను వచ్చిన మట్టిరోడ్డులోకి ఒకజీపు వెళ్లడం చూడు. అది దాదా రాణా గ్యాంగ్‌ది. వాళ్లెందుకు అటు వెడుతున్నారు. ఆ శ్మశానంరోడ్డులో ఏం పని? అనుకుని ఆలోచనలో పడ్డాడు. సూట్‌కేసు మూసేసి పొదల్లోకి విసిరేశాడు.

మనసంతా దాదా జీప్‌పైనే ఉంది. వెంటనే తన సెల్ తీసి దాదాకు రింగ్‌చేశాడు. సెల్ ఎంగేజ్‌లో ఉంది. ఎన్నిసార్లు చేసినా ఎంగేజ్ వస్తోంది. బిక్రమ్ అక్కణ్నించి మెల్లగా రోడ్డుమీద నడుస్తూనే ఏదైనా ఆటో వస్తే సిటీలోకి వెళ్లిపోదామనుకున్నాడు. అసలు తాను రైల్వేస్టేషన్‌లో కాకుండా ముందే దిగడానికి కారణం స్టేషన్లో తనను చూస్తే చాలు ఇన్‌స్పెక్టర్ నైట్‌డ్యూటీ వేసేస్తాడు. అందుకే ఇలా ముందు దిగాడు. హాయిగా రాత్రి రెస్టు తీసుకుని వెళ్లొచ్చని ఆశపడ్డాడు. తనకు దర్యాప్తులంటే ప్రాణం. అందుకే ఎక్కడ ఏచిన్న అనుమానం ఉన్నా దర్యాప్తు చేస్తుంటాడు. చిన్నతనంలో డిటెక్టివ్ నవలలు వందలకొద్దీ చదివేశాడు.

సెల్ మోగింది. బిక్రమ్ చెవికి అదిమాడు. “అరే బేవకూఫ్ నీకోసం రింగ్ చేస్తుంటే తగిలిచావడంలేదు. నిన్ను నీవే నమ్మవు. ముందు ఏదో ఒక సెల్‌నెంబర్ పెట్టుకుని చావరా! నామనుష్యులు వెతికి ఛస్తున్నారు. నీవు విసిరిన సూట్‌కేసు ఎక్కడా కన్పించిచావడంలేదు. అందులో ఏంతుంది?” దాదారాణా అరిచి అడిగాడు.

బిక్రమ్‌కు ఒక్కసారి ఒళ్లంతా జలదరించింది. వెంటనే సెల్ దూరంగా పెట్టి చిన్నగొంతుతో ‘సాబ్ సాబ్’ అని నీరసంగా ఉంధన్నట్టుగా నటించాడు.

“అరే చుప్ నువ్వు నీచెత్త సెల్‌ఫోన్. చెప్పి ఛావరా ఎక్కడ వేశావు, అది దొరకలేదు. ఎంతుందిరా నాలుగుకేజీలు గోల్డు ఉందికదా!” ఆమాటలువిన్న మరుక్షణం సెల్ ఆపేసి వెనక్కిపరుగెట్టాడు. పొదల్లో ఉన్న సూట్‌కేసును తీసుకుని ఇవతలికి వచ్చాడు. టార్చిలైట్ వేసి సూట్‌కేసు ఓపెన్‌చేసి చచ్చిన కుక్కను ఆకవర్‌లోంచి తీశాడు. దాని పొట్ట కుట్టి వుంది. కీచైన్‌కున్న చాకుతో కోశాడు. లోపల భాగాలన్నీ తీసి కేవలం చర్మంతో కూడిన స్కెలిటన్ వుంది. అందులో ప్లాస్టిక్‌కవర్లలో చుట్టిన బంగారుదిమ్మలు నాలుగున్నాయి. వాటిని చూసి అవాక్కయ్యాడు. సూట్‌కేసును అక్కడ పారేశాడు.

మళ్లీమళ్లీ దాదాసెల్‌కు రింగ్ చేస్తూనేఉన్నాడు. బిక్రమ్ స్విచ్‌ఆఫ్‌చేసి గోల్డును తనబ్యాగ్‌లో వేసుకుని రోడ్డుమీద వేగంగా నడవసాగాడు. ఒకటాక్సీ కన్పిస్తే అందులో ఎక్కి తనంటికి వెళ్లిపోయాడు. బిక్రమ్‌కు ఆరాత్రి నిద్రపట్టలేదు. పోలీస్ అధికారులకు చెపితే మరోలా ఉంటుంది. అయినా ఇంత డబ్బు ఎందుకు ఇచ్చేయ్యాలి. తానే స్వంతం చేసుకోవాలనుకున్నాడు. దాన్ని ఎలా అమ్మి సొమ్ము చేసుకోవాలో ఆలోచించసాగాడు.

వేకువజామున కుక్కఅరుపులకు అప్పుడే నిద్రపట్టిన బిక్రమ్ ఉలిక్కిపడిలేచాడు. గుండెలు జల్లుమన్నాయి. పోలీస్ డాగ్ అరుపే అది. కొంపదీసి గోల్డు తెచ్చానని పోలీసులు దర్యాప్తు చేయడం తనను పట్టేయడం అన్నీ ఒకేసారి జరిగి పోయాయా అని అంతులేని ఆశ్చర్యంతో చూశాడు. అదేపనిగా తలుపు తడుతుంటే వెళ్లి తీశాడు. ఎదురుగా రాక్షసుడిలా కన్పించాడు దాదా. అతడి చేతిలో గొలుసుకు నల్లని గూర్ఖాజాతి కుక్క తనని తినేసేలా నోరుతెరిచి అరవసాగింది.

వేకువజామున కుక్క అరుపులకు అప్పుడే నిద్రపట్టిన బిక్రమ్ ఉలిక్కిపడిలేచాడు. గుండెలు జల్లుమన్నాయి. పోలీస్ డాగ్ అరుపే అది. కొంపదీసి గోల్డు తెచ్చానని పోలీసులు దర్యాప్తు చేయడం తనను పట్టేయడం అన్నీ ఒకేసారి జరిగి పోయాయా అని అంతులేని ఆశ్చర్యంతో చూశాడు. అదేపనిగా తలుపు తడుతుంటే వెళ్లి తీశాడు. ఎదురుగా రాక్షసుడిలా కన్పించాడు దాదా. అతడి చేతిలో గొలుసుకు నల్లని గూర్ఖాజాతి కుక్క తనని తినేసేలా నోరుతెరిచి అరవసాగింది.

“పోలీస్ చూశావా రివర్స్‌గేర్‌లో ఉందికదూ! మేము ఎత్తుకెడితే మీరు మీకుక్కలతో వచ్చి మమ్మల్ని పట్టుకుంటారు. ఇప్పుడు మాడాగ్ నిన్ను పట్టుకుంది. ఎక్కడ ఆగోల్డు? నువ్వు మర్యాదగా ఇచ్చేస్తే నిన్ను వదిలిపోతాం. లేకుంటే చంపి ఇల్లంతా పందిరిచేసి వెతికి మాది మేము తీసుకుపోతాం”

అప్పటికే దాదా మనుష్యులు ఇంట్లోకి జొరబడ్డారు. ఆ కుక్క క్షణాల్లో బీరువామీద ఉన్నబ్యాగును పసిగట్టి అరిచింది. ఆవెంటనే బ్యాగ్‌తో అంతా లిప్తపాటులో జీప్ ఎక్కి పారిపోయారు.

బిక్రమ్‌కు ఏమీ పాలుపోలేదు. గోల్డు పోయినా దానితో వచ్చిన కుక్క చచ్చిన కంపు ఇంటిని వదిలిపోలేదు. ఏమి చేయాలి? ఎలా అధికారులకు చెప్పాలి? వాళ్లు రాత్రి దొరికితే నీ ఇంటిమీద పడి దాదా ఎత్తుకెళ్లాక మాకు ఫిర్యాదు చేయడంలో ఆంతర్యం ఏమిటి? అని అడిగితే తాను దొరికిపోతాడు. చూస్తూ దాదాను వదిలేయడమా అని పరిపరివిధాలుగా ఆలోచించి చివరికి అధికారులకు చెప్పాడు. ముందు తిట్టిపోసినా దాదాకోసం వేట ప్రారంభమైంది. అతడు చిక్కలేదు. కానీ, పదిహేను రోజుల తర్వాత ట్రయిన్‌లోంచి మరో సూట్‌కేస్ పడినపుడు దాదా అతడి మనుష్యులు దానికోసం ఆ నిర్జన ప్రదేశానికి వెళ్లినపుడు అక్కడే మాటేసిన పోలీసులు పట్టుకున్నారు.

దాదా చర్మాల వ్యాపారం చేస్తుండేవాడు. ఆతర్వాత అతడో ఖూనీకేసులో జైలుకు వెళ్లివచ్చాడు. అప్పట్నించి ఆవ్యాపారంతో బాటు గూండాయిజం చేస్తుండేవాడు. అంతర్రాష్ట్ర ముఠాలవారు దొంగిలించిన బంగారం ఇలా కుక్కలశవాలలో పెట్టి పంపేయడం వారికి వేరే రూట్‌లో డబ్బు చేరవేయడం చాలా కాలంగా చేస్తునేఉన్నాడు. దాదా ద్వారా వారి అడ్రసులు తెలుసుకుని వారిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కానిస్టేబుల్ బిక్రమ్‌లో దర్యాప్తుమీద ఉన్న ఆసక్తి కారణంగానే అంతర్రాష్ట్ర దొంగల గుట్టు రట్టయ్యింది.

కవిత్వమ్

సంక్రాంతి పథం

- తంగిరాల చక్రవర్తి

సత్యాన్ని తిరగ రాస్తే మైటాస్
మైటాస్ తిప్పి చూస్తే అసత్యం
సత్యా అసత్య రంగుల వలలో
చిక్కిన సామాన్యుల జీవితాల
తల రాతలు మార్చే అంకెల గారడీగాళ్ళ
మాయా మార్కెట్ తంత్రం ఓ దోపిడి మంత్రం
యావజ్జీవం కటకటాలు లెక్కించాల్సిన ఈ కుబేరులు
కోట్లాది శ్రమజీవుల "మదుపు" శ్రమను దోచే చోరులు
నాటి "చరఖా" మార్క్ కాంగిరేసు బురఖాలో దాగిన
కనిపించే నేరగాళ్లు! కనిపించని బేరగాళ్ళు-
కార్పొ"రేట్" క్రైమ్ కల్చర్ సృష్టికర్తలంతా "వైట్‌హౌస్"

చట్ట చుట్టాలే- అన్నది జగమెరిగిన సత్యం-
నాటి ఎన్రాన్ దబోల్ ప్రాజెక్టు నుండి
నేటి మహానగర్ మెట్రో రైలు ప్రాజెక్టుదాకా
బో"ఫోర్స్" నుండి బ్యాంక్ దివాలాలు దాకా
హర్షద్ మెహతా నుండి "మైటాస్" సత్యాల దాకా
తెల్సిన తెల్గీ స్టాంపుల కుంభకోణం నుండి
తెలియని ఆర్థిక అంతర్జాతీయ నేరాల దాకా
ఎన్నో... ఎన్నెన్నో...మోసాలు.. స్కామ్‌లు- స్వాములు-
గంజినీళ్లకు కొదవున్న ఉపఖండంలో కన్నీళ్ళకు కొదవేది??
రాళ్ళు నోళ్ళు తెరవకముందే! "పుడమి"
సెజ్‌ల సంకెళ్ళు తెంచుకోక ముందే!
రాష్ట్రాన్ని- రాజ్యాల్నీ దోచే దొంగల్లారా! పారిపోండి! ప్రాణాలు నిలుపుకోండి!
వందేమాతరం అన్న గడ్డపై వ్యవసాయక విప్లవం నాదమై ధ్వనిస్తుంది.
మకర సంక్రమణంలో సమర దారి తొక్కే భాస్కరుల దశ-దిశ మార్పు
నవ్య ఉషస్సుకు భవ్య స్వాగత గీతిక!

రైతు లోకం

- నాగిశెట్టి



పోల్చి చెప్పడానికి
పందికొక్కుల్లేవ్,
చూరులెంట తిరిగే
చుంచెలుకల్లా తయారయ్యాయి
ముచ్చటగా తిరిగే పిచుకలు
కనుమరుగయ్యాయి
పంచలో వడ్ల కంకులగుత్తిని

వేళ్లాడదీసే నాథుడులేక-
ఓ పిల్లి ఎడతెరపి లేకుండా
ఏడుస్తూనే వుంది.
పాలకుండ లేని చుట్టకుదురువైపే
ఆశగా చూస్తూ-
చిక్కని కుడితి తాగి నవనవలాడాల్సిన
బర్రెలు బక్కచిక్కిపోయి
ఊసురోమంటున్నాయి-
చెట్టే కుప్పకూలిపోతే
చుట్టూ అల్లుకున్న బంధాలు
ఇంకేం మిగులుతాయి?
చల్ల కుండలతో దాహార్తిని తీర్చే
పల్లె చలివేంద్రాలు
ఇక తళతళ మెరిసే ఎండమావులే...

ఔను ...నేనొంటరిని

- 'మఉని'



ఔను....
నేనొంటరిని
సమాజాన్ని సరిగా అర్థం చేసుకోలేని నేను
ఒంటరిగానే ప్రయాణం చేస్తున్నా
నరనరాలలో నయవంచన నింపుకున్న నేను
నన్ను నేనే నమ్మలేని స్థితికి చేరుకున్నా
స్నేహంలో కూడా స్వార్థాన్ని చూసే నేను
సంఘంలో స్థానం లేకుండా చేసుకున్నా
అర్థాంగిని అడ్డుగోడలలో ఉంచాలనుకున్న నేను
ఆమె నుండి ఛీత్కారాల సత్కారాలనే అందుకున్నా
అత్యున్నత శిఖరాలను అధిరోహింపచేయాలనుకున్న నేను
పిల్లల అంభోధి దాటి అందనంత దూరం పోతుంటే చూస్తూ ఊరుకున్నా
నమ్మిన సిద్ధాంతాన్నే నట్టేట్లో కలిపిన నేను
నన్ను నేనే జనసముద్రంలో ఒంటరి నావలా ముంచేసుకున్నా

ఇంతకు ముందు ఎప్పుడూ లేనిస్పెషల్ ఆఫర్

ఈ అద్భుత అవకాశం 2500 మందికి మాత్రమే.

రూ.510/- ల ఇంగ్లీష్ కోర్సు రూ.200/- లకే

మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1		డివిజన్-2		డివిజన్-3		ఇవన్నీ
రూ.130/-	+	రూ.170/-	+	రూ.210/-	=	రూ.200/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ. 130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ. 170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ. 210/-

4 కోర్స్ గిఫ్ట్ పుస్తకాలు ఫ్రీ
(4 ఇన్ 1 పోకెట్ సైజులో)

1. వర్డ్ పవర్ (ఆంగ్ల పదాల అద్భుత శక్తి)
2. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ (ఇంగ్లీష్‌లో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)
3. వెర్బ్స్ డిక్షనరీ (క్రియలు - వాటి రూపాలు)
4. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ (ఆంగ్ల సమాన పదాలు & వ్యతిరేక పదాలు)

గిఫ్ట్ పుస్తకాల సైజు 9 cm X 11 cm లోనూ, కోర్స్ మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ, డైరీ సైజు 12 cm X 17.5 cm లోనూ (ఆఫ్‌సెట్ మల్టీకలర్ కవర్‌తో) ఉంటాయి. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ సంవత్సరానికి క్రొత్త డైరీగా ఉపయోగించుకునే విధంగా ప్రత్యేకంగా రూపొందించబడిన డైరీ. ఈ కోర్స్ తరువాత కూడా కొన్ని కోర్స్‌లు కలవు. వాటిని మీకు నియమిత నామ మాత్రపు ఫీజుతో పంపడం జరుగుతుంది.

కొత్త సంవత్సర కానుక



STUDENTS' ENGLISH INSTITUTE

Post Bag No. 8569,
New No. 203,(D) Habibullah Road, T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు, ఒక డైరీ మరియు 4 ఉచిత పుస్తకాలు ఇవన్నీ కలిపి కేవలం రూ. 200/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.
(మీ చిరునామా స్పష్టంగా అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో వ్రాయండి. లేనిచో కోర్సును పంపుటకు వీలుపడదు)

4734

స్పెషల్ ఆఫర్ కూపన్.

Name: ....

Address: ....

....

.... Pincode: ☐☐☐☐☐☐

చూద్దామా

రాజధానిలో రాచరికపు గురుతులు

ఢిల్లీ గురించి చెప్పాలనేసరికి ఏదోగా అనిపిస్తుంది. కారణం ఏంటంటే... అది అందరికి తెలిసిందేకదా అనిపిస్తుంది. కానీ దీని గురించి ఎంత రాసినా తక్కువే. ద్వాపరయుగం వరకు విస్తరించిన దీని గాథలు ఎన్నని చెప్పగలం? అందుకే అక్కడ కొలువైన పురాతన, చారిత్రక కట్టడాల గురించి ఈ వారం చెప్పుకుందాం.

అలాయి దర్వాజా

చక్కని గార్డెన్‌లో నిర్మించిన ఈ ప్రాంతపు కట్టడాల సమూహంలో సమున్నతంగా నిలిచివున్న ఈ కుతుబ్ మినార్, మన దేశంలోని బురుజులన్నింటికన్నా ఎత్తైనదని అంటారు. దీని శిల్ప రీతి అద్భుతమైన సమతూకంతో, సున్నితంగా దిద్దిన నగిషీల మనోహరాకృతుల మేలిముసుగులో, నింగికెగసిన సుందరాకృతి. ఇది ఎన్నోసార్లు పిడుగుపాట్లకు, భూకంపాలకు దెబ్బతిన్నా, మొత్తంమీద చెక్కుచెదరక, హుందాగా, అందంగా నిలచివుంది. దీని గురించి ఎన్నో కథలున్నాయి. ఒకప్పుడు దీనిని పృధ్వీ స్థంభమనేవారట. ఒకనాటి ఢిల్లీ పాలకుడు పృధ్వీరాజ్ చౌహాన్, దీని మొదటి అంతస్థు నిర్మించి, ఇక్కడ సతీసమేతంగా సంధ్యాసమయాలు గడుపుతూ, యమునా నదిలో ఎగిసిపడుతున్న తరంగాలను చూస్తూ ఆనందించేవాడట. దీనికే మరో కథ కూడా ఉంది. ఈ కుతుబ్‌మినార్‌ను క్రీస్తు పూర్వం 1200 ప్రాంతంలో కుతుబుద్దీన్ నిర్మించాడనీ, క్రింది అంతస్థుమీద ఉన్న పవిత్ర ఖురాన్ వచనాలు ఇతడి కాలంలో మలచినవేనని చెపుతారు. కుతుబుద్దీన్ మహమద్ ఘోరీకి సేనా నాయకుడిగా ఉండేవాడు. మహమద్ ఘోరీ పృధ్వీరాజ్‌పై సాధించిన విజయానికి గుర్తుగా క్రీస్తుపూర్వం 1192 ప్రాంతంలో ఈ కట్టడం ప్రారంభించారని తెలుస్తుంది. తరువాత ఇతని అల్లుడు షంషుద్దీన్ మరో రెండు మూడు అంతస్తులు క్రీస్తుపూర్వం 1210 ప్రాంతంలో పూర్తిచేశాడట. చివరి రెండు అంతస్థులు 1357 ప్రాంతంలో షిరోజిషా తుగ్లక్, సికిందర్ లోడి నిర్మించారని ఇక్కడి వాక్యాలను బట్టి తెలుస్తోంది. ఈ కుతుబ్ మినార్ ఐదు అంతస్థులతో ఉంటుంది. మొదటి అంతస్థు వరకు ఎక్కేందుకు అనుమతి వుంది. ఇక్కడి నుండి చూస్తే ఢిల్లీ నగరం అద్భుతంగా కనిపిస్తుంది. ప్రతి అంతస్థు చుట్టూ బాల్కనీ ఉంది. ఒకప్పుడు ఖిల్జీ వంశపు సుల్తానులు, తుగ్లక్ వంశపు చక్రవర్తులు ఈ శిఖరంనుండే సైనిక విన్యాసాలను తిలకించేవారట. కుతుబ్ మినార్ ప్రాంతంలో ఎన్నెన్నో శిధిలాలు, వందలాది సంవత్సరాలుగా ఎగసిపడిన వైభవాలకూ, పతనాలకు గుర్తుగా ఇప్పటికీ ఉన్నాయి.


కుతుబ్ మినార్

కువ్వతుయి- ఇస్లాం

మన దేశంలోని అన్ని మసీదులన్నింటిలో ఇదేమొదటిగా నిర్మించారని చెపుతారు. కుతుబుద్దీన్ పృధ్వీరాజ్‌ను జయించిన సంతోషంలో ఈ మసీదును కట్టించాడట. ఈ మసీదులో 5 వరుసలలో 35 స్థంభాలు వున్నాయి. మొదట దీని నిర్మాణం 1193 నుండి 1197 వరకూ జరిగిన తర్వాత షంషుద్దీన్ దీనిని విస్తరించాడు. తరువాతి కాలంలో అల్లావుద్దీన్ ఖిల్జీ ఈ మసీదును ఉత్తర, దక్షిణ దిశలలో రెండు పెద్ద దర్వాజాలు నిర్మించి రెండింతలు పెంచాడు. దీనిలో ఒక దర్వాజా ఇప్పటికీ మనం చూడొచ్చు. ఈ మసీదును విస్తరింప జేయటం వల్ల కుతుబ్‌మినార్, లోహ స్థంభంకూడా ఈ ఆవరణలోనే ఉన్నాయి. కాలగమనంలో జామిమసీదు నిర్మాణంలో ఈ మసీదు శిధిలావస్థకు చేరుకుంది.

అలాయి దర్వాజా

కువ్వతుయి - ఇస్లాం మసీదుకు నిర్మించిన రెండు దర్వాజాల్లో ఇప్పుడున్నది ఒక్కటే. ఇక్కడున్న కట్టడాలన్నింటికీ ఇదొక్కటే దర్వాజా అనిపిస్తుంది. 47 అడుగుల ఎత్తు ఎర్రరాతి గోడలతో నిర్మించారు. దానికున్న రెండు కిటికీలకు పాలరాతి జాలీలు ఉంటాయి. ఇలాంటి కట్టడాలలో దీనికి సాటి ప్రపంచంలోనే లేదన్నట్లు ఉంటుంది.

లోహస్తంభం

కథా నిలయం

లోహస్థంభం

కువ్వతుయి - ఇస్లాం మసీదు ఆవరణలోనే పెద్ద దిమ్మమీద ఏర్పాటు చేసిన ఇనుప స్థంభం ఉంది. ఇది 32 అడుగుల 8 అంగుళాల ఎత్తులో ఒకే పోత పోసిన స్థంభం. దీని వ్యాసం కిందభాగంలో 6 అడుగుల 4 అంగుళాలు, పై భాగంలో 2 అడుగుల 4అంగుళాలు ఉంటుంది. ఈ స్థంభం 1600 సంవత్సరాలుగా ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ కూడా చెక్కు చెదరకుండా ఉందంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఫిరంగి గుళ్లకు సైతం చెక్కు చెదరలేదు. ఈ స్థంభానికి వీపును ఆనించి చేతులను వెనుకగా స్థంభానికి చుట్టి పట్టుకుని మన మనసులోని కోరికలు కోరుకుంటే అవి నెరవేరుతాయని ఒక నమ్మకం కూడా ఉంది. ఈ స్థంభంమీద రాసిన దానిని బట్టి చూస్తే ఇది విష్ణుపాద పర్వతం మీది విష్ణుమందిరం యొక్క ధ్వజస్థంభంగా ఉండేదనీ, ఈ విష్ణుమందిరాన్ని చంద్రుడనే మహారాజు నిర్మించాడని తెలుస్తుంది. అయితే ఈ స్థంభం మీద కూడా ఒక వాదం ఉంది. 4వ శతాబ్దంలోని చంద్రగుప్త విక్రమాదిత్యుడే ఈ చంద్రమహారాజు అంటారు. మరొక వాదం ఏమంటే ఈ స్థంభం ఆనాటి ఇంద్రప్రస్థలో ప్రతిష్టింపబడిందనీ, తరువాతి కాలంలో అక్కడి అర్చనామూర్తిని మగధకు తరలించారనీ, తరువాత 11వ శతాబ్దంలో ఈ అర్చనామూర్తిని అనంగపాలుడు ఇక్కడున్న విష్ణుమందిరంలో ప్రతిష్టించాడనీ, ఈ ధ్వజస్థంభం ఆ మందిరానిదే అంటారు. ఇక్కడి శిధిలాల్లో నల్లరాతితో మలచిన చక్కటి విష్ణుమందిరం ఉంది. ఈ హైందవ మందిరం, ఇక్కడ లభించిన విష్ణు విగ్రహం, లోహధ్వజం అన్నీ కూడా ఒకనాటి విష్ణుమందిరం భాగాలే అనే వాదం బలంగా ఉంది. మరో కథ ఏమంటే అనంగపాలుని వద్ద ఒక పురోహితుడుండేవాడట. ఆయన ఇప్పుడుండే ఈ లోహ స్థంభం శేషుని శిరస్సుమీద నిలచివుందనీ, ఇది ఈ విధంగానే ఉన్నంతకాలం అనంగపాలుని రాచరికం నిరాఘాటంగా సాగిపోతుందని, దీన్ని అక్కడనుండి తొలగిస్తే అతడు రాజ్య భ్రష్టుడౌతాడనీ చెప్పాడట. ఇది విన్న అనంగపాలుడు అతను చెప్పింది నిజమోకాదో తెలుసుకోవాలన్న కుతూహలంతో ఈ స్థంభాన్ని పీకించాడట. ఆ స్థంభం తీసిన ప్రాంతంలో రక్తపు మరకలు కనిపించాయట. దాంతో భయపడిన రాజు స్థంభాన్ని తిరిగి యథా స్థానంలో నిలబెట్టడానికి ప్రయత్నించి విఫలమయ్యాడు. అందువల్లే ఆ రాజ్యానికి అతనే చివరి రాజంటారు. తరువాత మహమ్మద్ షా కాలంలో నాదిర్షా ఢిల్లీమీద దండెత్తాడు. అప్పుడు ఈ స్థంభం మీద దాడిచేసి దాన్ని కదిలించలేక విసుగుపుట్టడంతో దానిమీద ఫిరంగి పేల్చాడట. దాంతో స్థంభంమీద చిన్న సొట్ట పడింది. ఈ సొట్ట ఇప్పటికీ ఉంది.



కువ్వతుయి- ఇస్లాం లోపలి భాగం

ఎర్రకోట

ఇది లాల్ ఖిల్లా అనుకుంటే పొరపాటే. ఈ ప్రాంతంలోనే ఉండే ఎర్రకోట ఇది. దీని గోడలు 60 అడుగుల ఎత్తులో, 30 అంగుళాల మందంతో ఉన్నాయి. దీని నిర్మాణం అనంగపాలుని కాలంలో జరిగిందని చెప్తారు. అప్పట్లో ముస్లింల దండయాత్రలు అధికం కావడంతో పృథ్వీరాజు కాలంలో దీనిని ఏడున్నర మైళ్లకు పెంచి 10 దర్వాజాలు నిర్మించి పటిష్టపరిచారట. ఒకప్పుడు ఈ కోటలోనే హిందూ, జైన మందిరాలకు చెందిన 27 ఆలయాలు ఉండేవట. ఇప్పుడు మాత్రం అక్కడ ఏమీలేవు.



ఫిరోజ్‌షా కోట

యోగమాయ మందిరం

కుతుబ్‌మినార్‌కు సుమారు 250 గజాల దూరంలో ఈ యోగమాయ మందిరం ఉంది. శ్రీకృష్ణుని జనన్నాని గుప్తంగా ఉంచడానికి, ఆస్థానంలో తెచ్చి ఉంచిన శిశువు యోగమాయ. కంసుడు ఈ పసిబిడ్డను నరికేందుకు కత్తి ఎత్తగా ఆ బాలిక ఆకాశంలోకి ఎగిరిపోయి, శ్రీకృష్ణుని అవతరణ జరిగిందని... కంసుని హెచ్చరించిన సంఘటన ఈ ప్రదేశంలోనే జరిగిందని చెప్తారు. ఇక్కడ మొదట యోగినుల మందిరం ఉండేదని మరొక కథకూడా ఉంది. అయితే ఇప్పుడున్న మందిరం మాత్రం 1827లో లాలాసిధూమల్ అనే ఆయన నిర్మించాడట. 400 అడుగుల విస్తీర్ణంలో 42 అడుగుల ఎత్తైన కట్టడమిది. లోపల దేవీ విగ్రహముంది. వెలుపల ద్వారానికి రెండువైపులా పులుల శిల్పాలకు బోనులు అమర్చారు.

ఇండియా గేటు

ఇది లార్డు ఇర్వింగ్ వైస్రాయిగా ఉన్నప్పుడు నిర్మించిన కట్టడం. దీన్ని దాదాపు నాలుగున్నర అడుగుల ఎత్తున్న వేదికమీద నిర్మించిన చతురస్రాకారపు కట్టడం. నాలుగువైపులా విశాలమైన ఆర్చీలు సమానంగా ఉంటాయి. ఇది నాలుగు రోడ్ల కూడలిలో ఉంది. మొదటి ప్రపంచ యుద్ధంలో మరణించిన యోధుల స్మారక చిహ్నమిది. వారి పేర్లు చాలా వరకు రాతి పలకపై చెక్కబడి ఉన్నాయి.

జంతర్ మంతర్

ఇది పార్లమెంటు స్ట్రీట్‌కు దగ్గర్లో ఉంది. జైపూర్ మహారాజు రెండవ జైసింగ్ నిర్మించిన అంతరిక్ష పరిశోధనశాలల్లో ఇది మొదటిది. దీనిని 1724లో నిర్మించారు. రాళ్లు, సున్నంతో నిర్మించిన వివిధ యంత్రాల అంచులకు మాత్రం పాలరాతిని అమర్చి కొలమానాలు అతి సున్నితంగా చెక్కారు. సామ్రాట్, రామ, జయప్రకాశ్, మిశ్ర యంత్రాలిక్కడఉన్నాయి. వీటిలో కనిపించే రేఖా శాస్త్ర నిబద్ధత, కత్తితో కోసినట్లుండే అంచులు, ఆనాటి జిజ్ఞాసకు, నిర్మాణ కౌశలానికి ప్రతీకలు.

కన్నాట్ సర్కస్

ఇది వృత్తాకార భవన సముదాయం. భవనాలు వాటి అమరిక కూడా వృత్తాకారంలోనే ఉంటాయి. ఒక్కో కట్టడం చుట్టూ వరండాలు, వాటి కమర్చిన స్థంభాలు వలయాకారంలో ఉంటే వీటి మధ్యలో పెద్ద ఫౌంటెన్ ఉంది. దీని చుట్టూ పరుచుకున్న పచ్చటి లాన్లు, భవనాల వరుసల మధ్య చక్కటి రోడ్లతో చాలా బావుంటుంది. 1920లో కన్నాట్ డ్యూక్ ఈ దేశాన్ని దర్శించిన దానికి గుర్తుగా నిర్మించారు. ఇది పెద్ద వ్యాపార కేంద్రం.

ఫిరోజ్‌షా కోట

ఢిల్లీకి మధురకు మధ్యలో ఉన్న శిధిలమైన కోట ఇది. క్రీస్తుపూర్వం 1354లో ఫిరోజిషా తుగ్లక్ ఇక్కడ ఫిరోజాబాద్ అనే నగరం నిర్మించి చుట్టూ 30 అడుగుల ఎత్తులో ప్రాకారం నిర్మించాడట. ఇప్పుడది పూర్తిగా శిధిలమైనా, దీనికి మధ్యలో 36 అడుగుల ఎత్తున్న అశోక స్థంభం మాత్రం ఇప్పటికీ ఉంది. కానీ దీనినపైనున్న మకుటం మాత్రం లేదు. ఇక్కడి విశేషమేమంటే ఈ కోటలోవున్న జామి మసీదుకు, ఉత్తర దిశలో ఉన్న మూడు అంతస్థుల కట్టడంపైకి వెళ్లినకొద్దీ పరిమాణం తగ్గుతూ పిరమిడ్‌లా ఉంటుంది. దానిపైన ఈ అశోకస్థంభాన్ని నిలబెట్టారు. ఈ శిలా స్థంభాన్ని అంబాలా జిల్లా నుండి తెచ్చారట.

ఓ మంచి పుస్తకం

అమూల్య రచనల అద్భుత సంపుటం

ఇంకా రాజకీయ తాత్విక ప్రాధాన్యత గల వ్యాసాలూ, మహనీయులను స్మరించే వ్యాసాలు చాలా వున్నాయి. లౌకిక తత్వం గురించి సర్వేపల్లి గోపాల్ రాసింది వాటిలో మొదటిది. రాం మనోహర్ లోహియా ఒక తీర్పులో పౌర ధిక్కారం గురించి ప్రస్తావించిన భాగాలున్నాయి. కమ్యూనిస్టులతో ఏకీభవించని సోషలిస్టుల వ్యాసాలు ఈ సంపుటంలో చాలా వున్నాయి. పి.సునీల్, రావెల సోమయ్య, రావెల అరుణ వంటివారు రాసినవి వాటిలో చెప్పుకోదగినవి.

తెర

మనుషులను గౌరవించడానికి అనేక మార్గాలు. సన్మానాలు, సత్కారాలు, విగ్రహ ప్రతిష్ఠాపనలు, గౌరవార్థ నిర్మాణాలు వాటిలో కొన్ని. అభినందన సంచికల ప్రచురణ కూడా ఇందులో ఒకటి. గొప్పవాళ్ల గౌరవార్థం షష్టిపూర్తి, సప్తతి వంటి సందర్భాల్లో గాని, ఏవైనా బిరుదులు పదవులు వచ్చినప్పుడు గాని ప్రత్యేక సంచికలు ప్రచురిస్తుంటారు. ఆ వ్యక్తులతో తమ అనుభవాలు, అనుబంధాలు వారి సేవలు రచనలు వంటి విషయాలపై వేర్వేరు సమకాలికులు సన్నిహితులు వ్యాసాలు రాస్తుంటారు. ఇలాగాక ప్రసిద్ధ చరిత్రకారులు శాస్త్రజ్ఞుల వంటివారి గౌరవార్థం వారికి దీటైన వారే ఏదో ఒక అంశంపై మంచి సంకలనాలు తెస్తుంటారు. కావలి జవహర్ భారతి నిర్వాహకులు ఈ పద్ధతినే మరింత మెరుగుపర్చి అపురూప సంపుటాలు వెలువరించే కొత్త వరవడి తీసుకొచ్చారు. అన్ని విధాల సంప్రదాయేతరంగా (అన్ కన్వెన్షనల్) అదే సమయంలో అత్యంత సంపద్వంతంగా సంపుటీకరణ చేస్తున్నారు.

గతంలో తమ సంస్థ వ్యవస్థాపకుడైన డి.ఆర్. గౌరవార్థం 'అక్షర' అనే అద్భుత సంపుటాన్ని తీసుకొచ్చిన బృందం అలాటి మరో మంచి ప్రయత్నం చేసి ఇంకో విజ్ఞాన భాండాగారాన్ని చదువరుల చేతుల్లో పెట్టింది. జిజ్ఞాసాపరులు ప్రత్యేకించి కళాసాహిత్యాల పట్ల ఆసక్తి గల వారు తప్పక చూడవలసిన అరుదైన ఉద్గ్రంథమిది(1300 పేజీలతో అక్షరాలా ఉద్గ్రంథమే) న్యాయశాస్త్ర కోవిదుడు పద్మభూషణ్ పావని పరమేశ్వరరావు గౌరవార్థం వెలువడిన ఈ గ్రంథానికి " ఇయర్స్ ఆఫ్ విజన్" (దార్శనిక వత్సరాలు) అని నామకరణం చేశారు. వల్లంపాటి వెంకటసుబ్బయ్య, మాడభూషి శ్రీధర్, కొమ్మన రాధాకృష్ణమూర్తి సంపాదకవర్గంగా వ్యవహరించారు. అయితే పుస్తకం వచ్చేలోగానే వల్లంపాటి కన్నుమూయడం ఒక విచారకరమైన ఘటన. ఈ ముగ్గురితో పాటు ఎంతో మంది మేధావులు సంపాదకవర్గంలో వుండి విషయ సమృద్ధం చేశారు.



1931లో పుట్టిన పావని పరమేశ్వరరావు 60లలో ఢిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్ర అధ్యాపకుడుగా పనిచేశారు. తర్వాత కాలంలో సుప్రీంకోర్టు బార్‌లో చేరి అనేక కీలకమైన కేసులు వాదించారు. రాష్ట్ర ప్రభుత్వాలను ఇష్టానుసారం తొలగించే కేంద్ర క్రీడకు అడ్డుకట్ట వేసిన ఎస్ఆర్ బొమ్మయ్ కేసు, పార్లమెంటు సభ్యుల హక్కులను నిర్ధారించిన పివినరసింహారావు కేసు,అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జయలలితను ముఖ్యమంత్రిగా నియమించవచ్చునని చెప్పిన కేసు, ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని నిరోధించే టిఎంఎ పాయ్ కేసు వగైరాలెన్నో వాదించారు. గుజరాత్ మారణహోమంలో బెస్ట్ బేకరీ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు కొట్టివేస్తే పీపీ రావు మానవ హక్కుల సంఘం తరపున వాదించి పున:ప్రారంభించారు. ఈ విధంగా ఆయన లౌకిక ప్రజాస్వామిక విలువల పరిరక్షణకు సంబంధించిన అనేక కేసుల్లో కీలక పాత్ర వహించారు. అనేక అంతర్జాతీయ న్యాయసదస్సులలో పాల్గొన్నారు. ఈ సేవలకు గాను పలు పురస్కారాలు పొందారు. 2006లో ఆయనకు పద్మభూషణ్ సత్కారం లభించింది.

ఈ పుస్తకంలో మొదట ప్రసిద్ధ న్యాయ శాస్త్ర కోవిదుల రచనలు ఇచ్చారు. దేశంలో న్యాయశాస్త్ర విచికిత్సకు ఆద్యులలో ఒకరైన గజేంద్రగాడ్కర్ వ్యాసం ఇందులో మొదటిది. న్యాయనైతికత పేరుతో రాసిన వ్యాసంలో ఆయన తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలెవ్వరుయ అన్న భావన న్యా మూర్తులను నడపించాలని కోరారు. ధర్మ నిరతి అన్న భావనను ఉపనిషత్తుల కాలం నుంచి ఎలా చూశారో పేర్కొన్నారు. భారత న్యాయవ వ్యవస్థలో అనేక నూతన ధోరణులకు నాంది పలికిన పిఎన్ భగవతి వ్యాసంలో న్యాయస్థానాల జోక్యం, న్యాసహాయం, కేసుల భారం తగ్గింపు వంటి సమకాలీన అంశాలను స్పృశించారు. ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు(పిల్స్)ను ఏ కోణం నుంచి ఏ మేరకు తీసుకోవాలో చెప్పారు. అదే సమయంలో న్యాయ వ్యవస్థ పరిమితులను కూడా గుర్తు చేశారు. క్రియాశీల న్యాయవ్యవస్థ గురించి అనేక అనుకూల ప్రతికూల వాదనలు వస్తున్న తరుణంలో వైవిచంద్రచూడ్ దాని అవసరాన్ని నొక్కి చెబుతూ రాశారు. సామాజిక న్యాయం అన్న మాటలను ఆచరణలోకి తేవడానికి ఇది అవసరమన్నారు. కె.రామస్వామి న్యాయమూర్తి రాజనీతిజ్ఞత గురించి రాశారు. ఇక ఓ. చిన్నప రెడ్డి సోషలిజం రాజ్యాంగం, న్యాయం సహాయం అన్న వ్యాసంలో న్యాయ వ్యవస్థ పాలకవర్గాల పరిధిలో ఎలా పరిభ్రమిస్తుంటుందో విశదపర్చారు. ఇందుకు సంబంధించిన అనేక వైరుధ్యాలను కూడా సోదాహరణంగా రాజ్యాంగ అధికరణాలతో సహా ఉటంకించారు. పిఏ చౌదరి ప్రజలకు బాగా దగ్గరగా వుండే కింది స్థాయి కోర్టుల ప్రత్యేక బాధ్యతను గుర్తు చేశారు.

జస్టిస్ వి.ఆర్.కృష్ణయ్యర్ సమాచార హక్కు పూర్వాపరాలను సామాజికంగా రాజకీయంగా దాని సమంజసత్వాన్ని ఎత్తిచూపించారు. ఇందుకు గాను అనేక వాదనలు, ఉదాహరణలు పొందుపర్చారు. బి.పి.జీవన్ రెడ్డి,సోలీ సొరాబ్జీలు తమ వ్యాసాలలో అధికార దుర్వినియోగానికి సంబంధించిన అంశాలలో ప్రస్తుత చట్టం లొసుగులను మరింత పదునుగా వుండవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. పుస్తకానికి ప్రేరణగా నిల్చిన పీపీరావు రాజ్యాంగంలో త్రివిధ అంగాలైన చట్టసభలు, కార్యనిర్వాహక వర్గం, న్యాయవ్యవస్థల జవాబు దారీ

తనాన్ని నిలబెట్టడానికి మార్గాలు సూచించారు.ఇదే కోవలో రాజ్యాంగ మౌలిక స్వభావం అంటే ఏమిటి, న్యాయమూర్తుల తీరు తెన్నులు, వాతావరణ కాలుష్య నివారణలో వైఫల్యం, శాస్త్ర విజ్ఞాన స్ఫూర్తిని పరిరక్షించడంలో వైఫల్యం వంటి అంశాల గురించి రాజీవ్ ధావన్,భగవాన్ దువా, ,పి.జగన్మోహనరెడ్డి తదితరుల వ్యాసాలున్నాయి. రిజర్వేషన్లపై వి.నాగేశ్వరరావు రాసిన పెద్ద వ్యాసం మరొకటి. ఇవన్నీ విషయ పుష్టి గలవే.

ఇంకా రాజకీయ తాత్విక ప్రాధాన్యత గల వ్యాసాలూ, మహనీయులను స్మరించే వ్యాసాలు చాలా వున్నాయి. లౌకిక తత్వం గురించి సర్వేపల్లి గోపాల్ రాసింది వాటిలో మొదటిది. రాం మనోహర్ లోహియా ఒక తీర్పులో పౌర ధిక్కారం గురించి ప్రస్తావించిన భాగాలున్నాయి. కమ్యూనిస్టులతో ఏకీభవించని సోషలిస్టుల వ్యాసాలు ఈ సంపుటంలో చాలా వున్నాయి. పి.సునీల్, రావెల సోమయ్య, రావెల అరుణ వంటివారు రాసినవి వాటిలో చెప్పుకోదగినవి. ఇదే గాక నెహ్రూ వారసత్వంపై కమ్యూనిస్టు ఉద్యమ తొలి అగ్రనేత పిసిజోషి రాసిన వ్యాసం, రవీంద్ర నాథ్ టాగోర్ మహాత్మాగాంధీపైన, గాంధీజీ టాగోర్‌పైన చార్లీ చాప్లిన్, ఐన్‌స్టీన్‌లపైన రాసిన అమూల్యమైన జ్ఞాపకాలున్నాయి.నరేంద్ర దేవ్ గురించి ఎం.చలపతిరావు, ఖాసా సుబ్బారావుపైన సి.రాజగోపాలాచారి, జయపురం రాజా విక్రమదేవ వర్మపైన కె.వి.గోపాల స్వామి,పిసిజోషిపైన కమలాదేవి ఛటోపాధ్యాయపైన జివిస్‌భార్గవ వంటివారు రాసిన నివాళులు, ప్రశంసలు అన్నిటినీ ఒకే చోట చదవడం గొప్ప అనుభవమే.తన స్వరాజ్య పత్రికకు కొనసాగింపుగా ఖాసా సుబ్బారావు స్వతంత్ర పత్రిక నడిపించడాన్ని ప్రకాశం పంతులు హృద్యంగా రాస్తారు. ఇవే గాక పత్రికా రంగంలో కొత్త పోకడలపై నిఖిల్ చక్రవర్తి రాసిన వ్యాసం కూడా చాలా విలువైంది.కార్టూనిస్టు ఆర్‌కె లక్ష్మణ్ తన రేఖా ప్రపంచం అనుభవాలను పంచుకుంటారు.నెహ్రూ, టాగోర్‌లు జానపద సంస్కృతిపై చేసిన రచనలు కూడా వున్నాయి.

ఇక 379వ పేజీ నుంచి తెలుగులోకి వస్తే అదో సౌందర్య విహారం. అవిరళ రసాస్వాదనం. ఇంచుమించు వేయి పుటల్లో ఎన్నెన్నో వెలుగు వెన్నెలలు, కళా సౌరభాలు, మహనీయుల జీవన రేఖలు, కళామూర్తుల మనోహర చిత్రణలు, పరిశోధనల సారాలు ఎన్నెన్నో! శంకరాచార్యుల సౌందర్య లహరిపై మనస్వి మధుర స్పర్శతో మొదలవుతుంది. అద్వైత కారుడైన శంకరుడు అనుభూతి సౌందర్యాన్ని ఎంత అమోఘంగా ఆవిష్కరించారో అవగతం చేసే రచన ఇది.జస్టిస్ చిన్నప రెడ్డి గుత్తిలో తను చదివిన లండన్ మిషన్ స్కూలులో తనను అమితంగా ప్రభావితం చేసిన ప్రిన్సిపాల్ స్మిత్ గురించిన జ్ఞాపకాలు తర్వాత వస్తాయి.మనోజ్ఞ చరిత్ర కారుడు మల్లంపల్లి సోమశేఖరశర్మ రచించిన 'ఆంధ్ర వీరులు' పై మరో ప్రసిద్ధుడు కట్టమంచి రామలింగారెడ్డి సమీక్షాత్మక రచన చరిత్ర పట్ల వుండాల్సిన సహేతుక దృక్పథాన్ని చెబుతుంది.రాయప్రోలు సుబ్బారావు జ్ఞాపకాల శకలాలు పొందుపర్చి చివరకు 'మైత్రిని పోలిన ధర్మపు సూత్రము వేరొండు లేదు మా మనుజులకున్' అంటూ కమ్మటి పద్యంతో ముగిస్తారు. భారతీయ ప్రాచీన సారస్వతాన్ని అమిత భక్తి శ్రద్ధలతో అధ్యయనం చేసిన జర్మన్ పండితుడు మాక్స్‌మూలర్‌ను వాకాటి పాండురంగారావు 'అగ్నిమీళే పురోహితం' అంటూ నివాళులర్పించిన వ్యాసం మరో ప్రత్యేకత. విశ్వామిత్ర సృష్టి అంటూ పులిగడ్డ వసంత కుమార్ ఆ రుషి పాత్రతో ముడిపడిన పురాణ గాధలను స్పృశించారు.రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ కట్టమంచిపై రాసిన వ్యాసం ఆయన సహజ మృదు శైలికి అద్దం పడుతుంది. పుస్తక రూపకర్తలకు స్ఫూర్తి ప్రదాతగా నిల్చిన రవీంద్ర కవీంద్రునిపై పలు రచనలున్నాయి. అందులో గురజాడ రచన విలక్షణమైంది.

సంపాదకులు రచనలను ఎంపిక చేసేప్పుడు సాత్వికతకూ, సకల ప్రజల గౌరవం పొందిన ప్రముఖులకు గౌరవం ఇవ్వడం వల్ల అన్నీ కాదనలేని రచనలే అమరాయి. (పివినరసింహారావుపై కె.రామచంద్రమూర్తి రచన వంటివి మాత్రమే ఈ కోవలో ఇమడటం కష్టం) మహాత్మాగాంధీపై పుచ్చలపల్లి సుందరయ్య నివాళి వ్యాసం ఆయన చారిత్రిక దృష్టికి అద్దం పడుతుంది. హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసుపై వ్యాసంతో పాటు ఆయన హరికథపై రాసిన వ్యాసం కూడా వుంది. శ్రీపాద , నార్ల, ఆచంట జానకి రామ్, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, చింతా దీక్షితులు, రాహుల్ సాంకృత్యాయన్, బుచ్చిబాబు, సంజీవదేవ్, అబ్బూరి వరద రాజేశ్వరరావు, బిఎన్‌రెడ్డి వంటి వారు వివిధ రంగాలపైన, సమకాలీనులపైన మార్గదర్శకులపైన రాసిన వ్యాసాలు కట్టిపడేస్తాయి.

జ్వాలాముఖి శరత్ బాబు జీవిత చరిత్రను హిందీ నుంచి అనువదించిన తర్వాత రాసిన వ్యాసం అమితాసక్తి కరమైంది. వ్యాసకర్తల పేర్లు ఇతివృత్తాల జాబితా కూడా చెప్పడం సుదీర్ఘ వ్యవహారమవుతుంది. చిత్రకారులు, శిల్పులు, గాయకులు, నాయకులు, కవులు రచయితలు ఒకరేమిటి జాతి దీపాలైన ఎందరో మహానుభావులు కళ్లముందు కదలాడినట్టనిపిస్తుంది. వారి ప్రతిభా విశేషాల ప్రకాశం కళ్లకు మిరుమిట్లు గొలుపుతుంది. ప్రజా చిత్ర ప్రసాద్ పేరిట మో హన్ రాసినా, గానకోకిలకు పాదాభివందనం అని యన్.సదాశివ అన్నా,వేగు చుక్కలను ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి స్మరించినా,సొగసుగా మృదంగ తాళం అని తనికెళ్లభరణి మహ్మద్ మొహీనుద్దీన్‌ను ప్రస్తుతించినా, కృష్ణాభిసారిక పేరిట కోడూరు పుల్లారెడ్డి మీరాబాయి మధురభక్తిని విశ్లేషించినా,బేగం హజరత్ మహల్‌ను సయ్యద్ నశీర్ అహ్మద్ గుర్తు చేసినా,తలిశెట్టి రామారావును బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు తలుచుకున్నా, పరిశోధనల కరంజియాకు కె.రామచంద్రమూర్తి ప్రణమిల్లినా దేనికదే ఒక విలక్షణంగా గోచరిస్తుంది.కొంత కాలం కిందట కన్నుమూసిన అనువాదకుడు రచయిత సహవాసి గురించిన రచనలూ వున్నాయి.నడివయసు గురించి బుచ్చిబాబు రాసిన వ్యాసం వంటివి మరో తరహాకు చెందినవి.

కళా సాహిత్యాలకే పరిమితం కాకుండా సంపాదకులు చారిత్రిక సామాజికాంశాలకు కూడా సముచిత స్థానం కల్పించారు. 1944లో విజయవాడలో అపూర్వంగా జరిగిన అఖిలభారత రైతు మహాసభల వివరాలను నాటి ప్రజాశక్తి నుంచి పునర్ముద్రించారు. చిందుభాగోతంపై కె.ముత్యం వంటివారు రాసిన వాటిని తీసుకురావడంలోనూ సామాజిక స్పృహ ద్యోతకమవుతుంది. కందుకూరి వీరేశలింగం ఘన వారసత్వాన్ని తెలుగు ప్రజలకు అందించేందుకై ఆనాడు రాజమండ్రి వెళ్లి ఆయన రచనలు వెలుగులోకి తెచ్చిన కమ్యూనిస్టు నేత పులుపుల శివయ్య తాను మాకినేని బసవపున్నయ్యతో కలసి వెళ్లిన నాటి అనుభవాలను అందించిన రచన 'యుగపురుషుడు'.రైతునాయకులు కొమ్మారెడ్డిసూర్యనారాయణపై చంద్ర రాజేశ్వరరావు, స్వయాన ఆయన కుమారుడైన కీ.శే.కొమ్మారెడ్డి రాజారామమోహనరావు, రాసిన వ్యాసాలు కూడా ఈ కోవలోవే. ఆనాడు కొత్తపాలెంలో కమ్యూనిస్టుపార్టీ నడిపిన వేసవి పాఠశాల గురించి మహారచయిత మహీధర రామమోహనరావు జ్ఞాపకాలు కూడా ఈ కోవకు చెందుతాయి. తెలుగు విభాగంలో దాదాపు 200 రచనలున్నందున రేఖామాత్రంగా ప్రస్తావించడం కూడా తేలికైన పనికాదు. ఆ విధంగా ప్రస్తావనకు రాని ప్రస్తుత ప్రముఖుల, గతించిన పెద్దలు చాలామంది రచనలను, చాలామందిపై రచనలను ఈ పుస్తకంలో చూడగలము. వూరికే తిరగేసినా గొప్ప ఉత్తేజాన్ని చక్కటి అవగాహనను ఇచ్చే బృహత్ సంకలనం ఇది. ఇవన్నీ ఒక్కచోట చూడటం ముమ్మాటికీ అసాధ్యం.

ఇన్ని అభినందనలతో పాటు ఒక చిన్న సూచన లేదా విమర్శ కూడా చేయాలి. ఎంపిక 'అక్షరలో ఇంతకంటే మెరుగ్గా జరిగింది. ఎలాటి పాతపడిన కొలబద్దలను గాని పాటించకూడదనుకున్నప్పటికీ కొన్ని పేర్లు పదే పదే రావడం చదువరిలో సద్భావన కలిగించదు. ఈ స్థాయిలో పుస్తకం తెస్తున్నప్పుడు ప్రణాళికతో పాటు దాని అమలు కూడా అంతే విశాల హృదయంతో జరగాలి.అప్పుడు అర్థమైన అద్భుతమైన మరిన్ని రచనలకు అవకాశం వుండేది. తొలి ప్రచురణకర్తల అనుమతి తీసుకోకపోయినా వాటి పేరు, తేదీ ప్రచురించడం పాఠకులకు పరిశోధకులకు కూడా ఉపయోగం.ఆసక్తికరం. ఇంత బృహత్ ప్రచురణ తేగలిగిన శక్తి, అవకాశం వున్న వారు ఆ మేరకు మరింత బాధ్యతగా ఆలోచించవలసిన భారాన్ని కూడా మోయవలసి వుంటుంది. పురాస్పర్శ పురోముఖంగానూ వైవిధ్యభరితంగానూ రూపొందుతుంది. రెండు గొప్ప ప్రచురణల తర్వాత అలాటి మరో మహత్తర కానుకను చదువరులు రచయితలు కూడా విశ్వోదయ బృందం నుంచి ఆశిస్తే ఆశ్చర్య పోవలసింది వుండదు. విలువ కట్టలేనిఈ మహా గ్రంథం పీపీరావుకు మాత్రమే కాక ఆంధ్రులందరికీ అమూల్య కానుకే.

✠

సినిమా కబుర్లు

తొలి ప్రయత్నం!

నీటి ప్రవాహం ఎంత విచిత్రమైనదో! అప్పటివరకూ ఎన్నో హొయలు పోయిన పాత నీటిని తోసేసి కొత్త నీరు ప్రవేశిస్తుంది. తన తడాఖా చూపిస్తుంది. అయితే ఇందుకు ఎన్నో ఇబ్బందులు కూడా ఎదురవుతుంటాయి. కాకపోతే ఎప్పటికైనా ఈ కొత్తనీరు కూడా పాత నీరు అయిపోతుంది. మళ్లీ కొత్త నీరు ప్రవేశిస్తుంది. ఇది నిరంతర ప్రక్రియ. సరిగ్గా చిత్రపరిశ్రమలో కూడా ఇదే విధంగా జరుగుతుంటుంది. ఎప్పటికప్పుడు కొత్త నటీనటులు వస్తుంటారు. తమ అందంతో... అభినయంతో ప్రేక్షకులను అలరించడానికి...మెప్పించడానికి ఎంతగానో కృషి చేస్తారు. అయితే తొలి చిత్రంతోనే మంచి పేరు సంపాదించుకోవడం, ప్రేక్షకుల మనసు దోచేయడం, విమర్శకుల మెప్ప పొందడం అంటే చిన్న విషయం కాదు. అది ఏ కొద్దిమందికో మాత్రమే సాధ్యం. టాలీవుడ్ అయినా... బాలీవుడ్ అయినా...హాలీవుడ్ అయినా... ఇది మాత్రం నిజం. ఇటీవల తెలుగు, హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగెట్టి ప్రేక్షకులను మెప్పించలేకపోయిన కొందరు కొత్త తారల వివరాలు చూద్దాం.

మేఘ బర్మన్

పలువురు బాలీవుడ్ అందాల భామల వలెనే మేఘ బర్మన్‌కూడా టాలీవుడ్‌లో పరీక్ష రాసింది. టీనేజీ ప్రేమకథా చిత్రం 'అంకిత్ పల్లవి అండ్ ఫ్రెండ్స్'లో నటుడు నిఖిల్ సరసన నటించింది. చిత్రం కథ బాగున్నప్పటికీ స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను నిరాశపరచింది.

ఊర్వశి శర్మ

గత సంవత్సరం టాలీవుడ్ దిగుమతి చేసుకున్న మోడళ్లలో ఊర్వశి శర్మ ఒకరు. మిగతా వారు తమ ఇష్టాఇష్టాలకు అనుగుణంగా ప్రేమ చిత్రాలు, హాస్య సినిమాలు ఎంచుకుంటే ఊర్వశి మాత్రం సస్పెన్స్ థ్రిల్లర్ ప్రధాన చిత్రం 'త్రీ' ఎంపిక చేసుకుంది. సాహసం చేసినా అనుకున్నది సాధించలేకపోయింది. పైగా బాలీవుడ్ చిత్రం 'నఖాబ్' కూడా ఆమె ఫ్లాప్ చిత్రాల జాబితాలో చేరింది.

అదితి శర్మ

ఆకట్టుకునే రూపంతో తెలుగు చిత్రసీమలో అడుగెట్టిన బాలీవుడ్ వర్థమాన తార అదితిశర్మ. ప్రేమకథా చిత్రం 'గుండె ఝల్లుమంది'లో ఉదయ్‌కిరణ్ సరసన నటించి తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. కానీ ఆ చిత్రం థియేటర్లకు వచ్చినట్టే వచ్చి వెళ్లిపోయింది. దాంతో టాలీవుడ్‌పై అదితి పెట్టుకున్న ఆశలు, కన్న కలలు అలాగే మిగిలిపోయినట్టైంది. ఇకపోతే బాలీవుడ్‌లో ఆమె నటించిన 'బ్లాక్ అండ్ వైట్' చిత్రం కూడా బాక్సాఫీస్ వద్ద పెద్దగా సద్దు చేయలేకపోయింది.

సోనాల్ చౌహాన్

మోడలింగ్ నుంచి చిత్రసీమలోకి అడుగెట్టిన సోనాల్ బాలీవుడ్ చిత్రం జానత్‌లో ఇమ్రాన్ హష్మి సరసన నటించింది. భారీగా శృంగారం ఒలికించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయం సాధించినా అదంతా ఇమ్రాన్ ఖాతాలోకే చేరిపోయింది. మోడలింగ్ చేయకముందు మిస్ వరల్డ్ టూరిజమ్ (2005) కిరీటాన్ని అందుకున్న సోనాల్ తదుపరి భవితవ్యం ఏంటో వేచిచూడాలి.

మంజరి

'జానే తూ....' అమ్మడు మంజరి టాలీవుడ్‌లో తన కెరీర్‌ను కామెడీ చిత్రం 'సిద్ధు ఫ్రమ్ సీకాకుళం'తో ప్రారంభించింది. అల్లరి నరేష్ జోడీగా చేసింది. చిత్రం ఓ మాదిరిగా ఆడింది. హాస్య ప్రధానంగా సాగే ఈ చిత్రంలో చెట్లచుట్టూ తిరిగి కుప్పిగంతులు వేయడానికే ఆమె పాత్ర పరిమితమైంది.

విజ్ఞాన వీచిక

శాస్త్రీయ హెచ్చరికల్ని ఆలకించాలి

> అమెరికా ఉత్పత్తి చేసే కార్లు విపరీతమైన ఇంధన దాహం గలవి. ఇంధన ధర పెరిగినా, తమ టెక్నాలజీని మార్చే ప్రయత్నాలు చేయకుండా కార్లు కొన్న వారికి ఉచిత ఇంధన కూపన్లు (పరిమిత కాలం వరకూ) ఇవ్వజూపాయి. పర్యావరణంపై ఇంత చిన్న చూపు ఉన్న పరిశ్రమలు అమెరికాలోనే కాదు... మన దేశంలోనూ ఉన్నాయి.

-డా॥ కాకర్లమూడి విజయ్

కొన్ని సంవత్సరాల క్రితం అమెరికాలో పొగాకు పరిశ్రమకు ఆఖరి దశలాంటిది ఏర్పడింది. 'పొగాకు ఆరోగ్యానికి హాని' అన్న శాస్త్రీయ వాదన ఆ పరిశ్రమను దాదాపు మూతపడేలా చేసింది. వెంటనే ఆ దేశపు సిగరెట్ పారిశ్రామికులు పొగాకు రైతుల వెనక దాగి, వారిని ముందుకు తోశారు. 'ఒకవేళ శాస్త్రీయ ఫలితాలను, వాటి హెచ్చరికలనూ పట్టుకు వేలాడితే లక్షలాదిమంది పొగాకు రైతులు వీధినపడతారు. దాంతో ఇంకా అనేక వందల అనుబంధ కార్యకలాపాలన్నీ ఆగి దేశ పురోభివృద్ధికి విఘాతం ఏర్పడుతుంది' అన్న అర్థంతో ప్రభుత్వాన్నే హెచ్చరించారు. ఆ హెచ్చరికలు పనిచేయలేదు. పొగాకు రైతులు వేరే పంటల్ని సాగుచేయడం ఆరంభించారు.



మొత్తానికి శాస్త్రీయ పరిశోధన ఒక పెద్ద పరిశ్రమను మూయించకపోయినా, ఆరోగ్యంపై అందరికీ అవగాహన కలిగించింది.

కొన్ని వారాల క్రితం అమెరికాలో మళ్లీ అటువంటి పరిస్థితే ఏర్పడింది. కాకపోతే అందుకు కారణం తాజా శాస్త్రీయ పరిశోధనా కాదు. ఆ పరిశ్రమ సిగరెట్లదీ కాదు. అమెరికాలో మహా శక్తివంతమైన వాహనాల పరిశ్రమ కూడా కుప్పకూలే పరిస్థితికి వచ్చింది. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సహాయం అర్థిస్తోంది. ఒక విధంగా వాహనాల రంగంలో పెద్దవైన జనరల్ మోటార్స్, ఫోర్డ్, క్రిస్లర్ ముప్పై మిలియన్ డాలర్ల ఉద్దీపన ప్యాకేజీ కోరుకుంటున్నాయి. వాతావరణాన్ని సమూలంగా నాశనం చేస్తున్న టెక్నాలజీతో పాటే ఇంధనాన్ని మెరుగ్గా వాడుకోలేని టెక్నాలజీతో ఇంతకాలం రాజ్యమేలిన వాళ్లు తమ పంథాన్ని వాతావరణానికి అనుకూలంగా మార్చుకోలేకపోవడం శోచనీయం. డీజిల్ వంటి ఇంధనాల వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు ఆరోగ్యసమస్యలు తలెత్తుతాయని విజ్ఞానశాస్త్రం ఎన్నడో విశదీకరించింది.

ఈ కార్ల సమస్య ఒక్క అమెరికాకే పరిమితం కాలేదు. యూరప్, ఆస్ట్రేలియా, చివరికి చైనా కూడా ఈ పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఇందుకు కారణాలు వెదకవలసిన పనిలేదు. -ఆర్థిక మాంద్యమే కారణం. తత్ఫలితంగా ప్రజలు కార్లు కొనడం మానేశారు. మూడేళ్ల క్రితం ఓ అయిదు బడా కార్ల కంపెనీలు -జిఎం, ఫోర్డ్, టయోటా, వోల్స్‌వాగన్, క్రిస్లర్- కలిసి ప్రపంచంలో మొత్తం కార్లలో సగానికి పైగా ఉత్పత్తి చేశాయి. అంటే అవి అవసరమైన వాటికంటే ఎక్కువగా ఉత్పత్తి చేసి ప్రజలపైన రుద్దేస్తున్నాయన్నమాట.

పైగా ఈ కంపెనీలు మెరుగైన ఇంధన సామర్థ్యమే భవిష్యత్తుకు అవసరం, కీలకం అన్న విషయాన్ని పట్టించుకోలేదు. వాస్తవానికి అమెరికా ఉత్పత్తి చేసే కార్లు విపరీతమైన ఇంధన దాహం గలవి. ఇంధన ధర పెరిగినా, తమ టెక్నాలజీని మార్చే ప్రయత్నాలు చేయకుండా కార్లు కొన్న వారికి ఉచిత ఇంధన కూపన్లు (పరిమిత కాలం వరకూ) ఇవ్వజూపాయి. పర్యావరణంపై ఇంత చిన్న చూపు ఉన్న పరిశ్రమలు అమెరికాలోనే కాదు... మన దేశంలోనూ ఉన్నాయి.

రెండేళ్ల క్రితం పర్యావరణ సంస్థల ఒత్తిడితో ప్రభుత్వం 'ఇంధన సామర్థ్యం గల ఇంజన్లు తప్పనిసరి' అన్న దిశలో ప్రయాణించడానికి ఒక కమిటీని నియమించింది. వెంటనే కార్ల ఉత్పత్తిదారులు, పరిశోధన కోసం సమయం కోరారు. పరిశోధన పూర్తై నియంత్రణా నియమావళి సిద్ధం కాగానే మళ్లీ ఉత్పత్తి దారులు గొడవ చేశారు. కార్లు ఉపకరణాలు కావనీ, వాటికి ఎనర్జీ ఎఫిషియన్సీ బ్యూరో తమ ఉత్పత్తులపై ప్రమాణాలు, విధించడం చెల్లదనీ వారి వాదన. ప్రధానమంత్రి కార్యాలయం నుండి ఉపరితల రవాణా శాఖకు చేరి బ్యూరో ప్రమాణాలను నీరుగార్చేసింది. ప్రస్తుతం యథాస్థితిని 2015 వరకూ కొనసాగించుకోవచ్చు.

పర్యావరణం మనకు సంబంధించింది కాదు, తరుగుతున్న ఇంధన నిలువలు మనవి కావు. అనుకునే వారికి విజ్ఞానశాస్త్రం విడమర్చే విషయమూ పెద్దగా ఏమీ లేదు. కాకపోతే అదే శాస్త్రీయ సహాయంతో ప్రకృతికి హాని తగ్గించి మన కోరికలు నెరవేర్చుకునే అవకాశమూ ఉందన్న ఆలోచన అందరిలోనూ కలగాలి. కనీసం కార్లవంటి వాతావరణ హానికారకాలను వాడేవాళ్లకైనా ప్రపంచ ఇంధన నిల్వలు తగ్గిపోవడానికీ, కాలుష్యం పెరిగిపోవడానికీ తామూ కారణమే అన్న కనువిప్పు కలగాలి.

ప్రకృతికి అవసరమైన మార్పుకి అనుగుణంగా మార్పు సంతరించుకోలేని మహా భూచరాలు ఈనాడు అంతరించిపోయాయి. మన పరిశ్రమలు ఏపాటివి?



డి. తేజశ్రీ
3వ తరగతి, అశోక్ నగర్,
హైదరాబాద్.



టి. జగదీష్,
జమిస్తాన్ పూర్,
హైదరాబాద్.



దారి చెప్పేస్తే పోలా!

కనిపెట్టండి

పిల్లలూ... బూచాడిలా కనిపిస్తున్నాడు చూశారుగా. అతడి శరీరమంతా కొన్ని వస్తువులతో తయారైంది. ఆ వస్తువులు కూడా అతని చుట్టూనే ఉన్నాయి. మరి ఆ వస్తువులను గుర్తుపట్టి వాటికి సున్నా చుట్టండే.



కలిపేద్దాం

పిడుగులూ ... పైన అంతందంగా ఉన్న బొమ్మను ఇలా చిన్న చిన్న ముక్కలుగా చేసేశారు. మీరు వాటిని అన్నింటినీ కలిపి మళ్లీ ఒక పెద్ద బొమ్మగా చేస్తారా.

ఎన్ని జంతువులో...

పిల్లలూ... ఈ ఒక్క జంతువును కొన్ని జంతువుల శరీర భాగాలతో చేశారు. అంటే దీని శరీరం ఒకటి, తల మరో జంతువుది, కొమ్ములు ఇంకో జంతువువి అన్నమాట. ఇలా ఏ శరీర భాగం ఏ జంతువుదో చెప్పాలి. సరేనా.





తేడాలెక్కడ?

నేస్తాలూ... రెండు బొమ్మల్లో ఆరు తేడాలున్నాయి . అవేంటో చిటికెలో కనిపెట్టాలి.





పేపర్ ఇల్లు

చేద్దామా



ఫ్రెండ్స్.... మీకు చిన్న బొమ్మరిల్లు కట్టడమెలాగో తెలుసా.. అంటే ఇటుకలు, సిమెంటు.... వీటన్నింటితో కాదులే, పేపర్‌తో. ఏంటీ పేపర్‌తో ఎంత సేపుంటుంది. అంటున్నారా? భలేవాళ్లే . ఒక్కసారి చేసి చూడండి. మీరు ఎన్ని రోజులు కావాలంటే అన్ని రోజులు భద్రంగా దాచుకోవచ్చు. అయితే దీనికి కావలసిందల్లా మందపాటి పేపర్, ఒక కలర్ స్కెచ్ పెన్ అంతే. మరిక చేద్దామా...

చతురస్రాకారంలో ఉన్న మందపాటి పేపర్ తీసుకోవాలి. దానిని సగానికి మడత పెట్టి ఆ మడత విప్పాలి. విప్పిన దానిలో కింద సగాన్ని మరలా సగానికి మడవాలి. అలాగే పైసగాన్ని వెనక్కు మడవాలి. ఇప్పుడు దాన్ని రెండు వైపులా చివరలు నిలువుగా మధ్యకు వచ్చేట్టుగా మడతపెట్టాలి. ఇలా మడత పెట్టిన పేపర్ రెండు చివరి అంచులను త్రిభుజాకారం వచ్చేట్టుగా మడతపెట్టుకోవాలి. ఇప్పుడు ఇల్లు ఆకారం వచ్చేసింది కదా. ఇక పై కప్పకు పెంకులు, గోడలకు కిటికీలు , తలుపులు అన్నీ స్కెచ్ పెన్ తీసుకుని గీసేయడమే. ఇల్లు రెడీ అయిపోయింది. దీన్ని ఎంచక్కా గోడమీదో, తలుపు మీదో అతికించేయడమే. ఐడియా బావుంది కదూ.

అట్టమీది కథ

గాంధీ నడిచిన పుణ్యభూమి



మన దేశంలో దాదాపు ప్రతి వూరి చౌరాస్తాలో ఆయన విగ్రహం, ప్రతి పాఠశాలలో, ఆఫీసులో ఆయన బొమ్మ వుంటుంది. ఎన్నేళ్ళైనా మన గుండెలో చెక్కు చెదరక ఉన్న సీదాసాదా అరుదైన మహామనిషి ఆయన... మామూలు మనిషికి ఆయన బాపూ.. మహాత్మా గాంధీ...

పూర్తిపేరు మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీ! ఆయనా, ఆయన అద్దాలూ, మూడు కోతులూ, చేతి కర్ర.. ఆయన ట్రేడ్ మార్కులు! మన దేశం గుండెల్లో మధ్యలో ఉంది మహారాష్ట్రలోని 'వార్ధా' జిల్లా! 5-6కిలోమీటర్ల దూరంలో ఉంది 'సేవాగ్రామ్'. ఒకప్పటి 'సేగావ్'... ! ఆయనకు వచ్చే వందల కొద్ది ఉత్తరాలు పొరపాటుగా 'శేగావ్' అనే గ్రామానికి తరలివెళ్లేవి. ఒకప్పటి సేగావ్‌ను కాస్తా సేవాగ్రామ్ అని నామకరణం చేశాడు. అది నాడూ-నేడూ గాంధేయవాదులకే కాకుండా ప్రతి సంవత్సరం వచ్చే ఐదారు లక్షల పర్యాటకులకు పసందైన 'తీర్థస్థానం'.

డా॥ జె.పి. వైద్య

ఉత్తరాదినీ, దక్షిణాదినీ కలిసే రైలు మార్గం వార్ధా 'సేవాగ్రామ్' లో టంచన్‌గా రైళ్ళను ఆపుతూ 'చలో'...! గాంధీకే కర్మభూమిలో! అంటాయి. కాని ఆధునికమైన ఆటోవాళ్లు మటుకు అమాయకమైన మొహాలు పెట్టి 'దొరికినంత దోచుకుందాం' అని రెడీగా ఉంటారు. గాంధీమార్గం తెలిసిన పెద్దోళ్ళు ముసిముసిగా నవ్వుతూ పక్కదారిన రోడ్డు చేరుకొని- 'జస్ట్‌ఫర్ సెవెన్ రూపీస్ పర్ హెడ్' లెక్కలేస్తూ 5-6 కిలోమీటర్లు పసందైన ఆటోయాత్ర చేసేస్తారు. మధ్యలోనే చిన్నపాటి టేకు చెట్ల చిట్టడవిలో కస్తూర్బా మెడికల్ హాస్పిటల్ కన్పిస్తుంది. చిన్న చౌరాస్తా చెదిరినట్టు పళ్ళ దుకాణాలూ, కూరగాయల అడ్డాలూ... ఒక రోడ్డు వినోబా భావే గారి పవనార్ ఆశ్రమం వైపు - మరోటి మార్నింగ్‌వాక్ చేసేవారికోసం 'పర్వత్ పూర్' వైపు, కుడి వైపు మలుపు నేరుగా 3,4 ఫర్లాంగుల దూరంలోని అలనాటి మహాత్మా నిలయం వైపు వెడతాయి. మలుపు దగ్గరే కుడివైపు మహదేవ్ భాయి భవన్ ఉంది. సర్వసేవాదళ్ కార్యస్థలం అది. చక్కటి గాంధీ లైబ్రరీ ఉన్న పుస్తక ప్రియుల అడ్డా అది.

అంతవరకు ఎక్కడా రోడ్డు మీద గాంధీతత్వం.. గాంధీయిజం కన్పించదు. స్కూటర్ల మీద తుర్రున వెళ్లే 'మేకప్ అమ్మాయిలు- మోడర్నిటీ' కనిపిస్తుంది. వంద అడుగుల తర్వాత అసలు దృశ్యాలు కనిపిస్తాయి. పెద్దపెద్ద పురాతన వృక్షాలు... రంగులు లేని, మట్టి రాలిపోయిన గోడలు... కూన పెంకుల గుడిసెల్లాంటి ఇళ్ళు.. మెల్లగా కదిలే ఖద్దరు వస్త్రాల మనుష్యులు... హడావుడిగా పని ఉన్నట్లు పరుగెత్తే కుక్కలు... గమ్మత్తేమిటంటే అవి సాధారణంగా ఎవర్నీ కరవవు. మన వెంటే ఆశ్రమం దాకా వస్తాయి... 'వార్నీ..!నువ్ గాంధీ దోస్తువులే? నడూ జల్దీ...' అన్నట్టు అంటుకొని సఫర్ సాగిస్తాయి.

ఎడంవైపు పొడుగాటి జీర్ణమైన గృహ సముదాయం... కంచెకు





కథా నిలయం

అక్కడక్కడా ఇనుప గేట్లూ.. వాటి మీద వెల్డింగ్ చేసిన 'బాపూ జమానా చర్ఖాలు...' ఫెన్సింగ్ మీద తోకలెత్తి స్వైర విహారం చేసే 'నల్లమొహాల కోతులు... బాపు నిలయంలోని పెంకుల పాలిటి ఆటంకవాదులు ఈ కోతులే!

కాస్త దూరంలో కుడివైపు సొంపుగా ఇంపుగా కన్పించే ఆధునిక గృహ సముదాయం చిన్న తోట.. అదంతా 'యాత్రినివాస్' పక్కనే 'గాంధీ చిత్రప్రదర్శనీ' అనే గాంధీ చిత్రాలు బొమ్మల చక్కటి మ్యూజియం. అందులో పచ్చటి లాన్స్‌మీద సోఫా సైజంత గాంధీ కళ్ళద్దాలు ఉంటాయి. అందుతోంచి ఏం చూస్తాం? అనే ప్రశ్నకు జవాబు వెతుక్కుంటూ పక్కనే ఉన్న గాంధీ ఆశ్రమం వారి సబ్బులూ, పళ్లపొడి, ఖద్దరు గుడ్డల అమ్మకం కేంద్రాలు దర్శించాలి. లేదా పక్కనే ఉన్న ఓపెన్ రెస్టారెంట్‌లో 'పళ్ళ రసం' సేవిస్తూ గోడమీది 'వార్లీపేయింటింగ్' ను కళ్ళు అప్పగించి చూడాలి. ఈ ప్రదేశంలో 'టీ కాఫీ, ఇతర డ్రింక్స్' నిషేధం. జాగ్రత్త! ఇదంతా 'గాంధీగారి ఇలాకా' మరి! పక్కనే ఎడమవైపు సేవాగ్రామ్ ఆశ్రమ పరిసరం...!

12 మార్చి 1930 నాడు తన 78 అనుంగు స్వాతంత్ర సమర వీరులతో 'సబర్మతీ ఆశ్రమం' నుండి విశ్వవిఖ్యాత 'ఉప్పు సత్యాగ్రహం' కోసం ప్రయాణం సాగించారు గాంధీజీ. గుజరాత్‌లోని 'దండి' అనే సముద్రతీరం చేరుకున్నారు. 6, ఏప్రిల్ 1930 నాడు అది ప్రపంచం ఆశ్చర్యంగా గమనించిన వింత. ఆపని కోసం శాంతిదూత 1933 దాకా 'ఏర్వడా జైల్'లో బంధీ అయ్యారు. ఆ తర్వాత సాగింది 'హరిజన యాత్ర'. జమునాలాల్ బజాజ్ వార్ధాలోని సుసంపన్నులైన గాంధేయుడు. 'నన్ను మీ అయిదో పుత్రుడిగా స్వీకరించండి' అని ప్రాధేయపడ్డాడు. 'ఉప్పు సత్యాగ్రహంతో స్వాతంత్రాన్ని పొందకపోతే తిరిగి మళ్ళీ సబర్మతి ఆశ్రమంలో కాలుపెట్టను' అని భీష్మప్రతిజ్ఞ తీసుకున్న గాంధీజీకి హరిజనులూ, పేదవారూ ఉండే మారుమూల ప్రాంతంలో ఆశ్రమాన్ని నెలకొల్పాలనే వాంఛ ఉండేది. అప్పటికే మిస్‌స్లేడ్ (మిరాబేన్) ఆ ప్రాంతంలోని 'సింధీ' గ్రామంలో ప్రజలతో ఆత్మీయంగా కలిసిపోయి ఉంది. సింధీ వార్ధాకు అంటుకొని ఉన్న గ్రామం. నాలుగు మైళ్ళ దూరంలో సేవాగ్రవ్‌కు వెళ్ళి వడకటం, పూరి పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యం కోసం తపించేది. అందరి బలవంతం మీద గాంధీగారు వార్ధాలోని మగన్‌వాడి నుంచి సేగావ్ వచ్చి చూశారు.

ఆ! బావుంది... ఇక్కడే మన ఆశ్రమం నిర్మిద్దాం! అయితే ఒక్కమాట! ఆశ్రమ నిర్మాణం అక్కడి సామాగ్రితోనే.. అంటే 75 కిలోమీటర్ల పరిధిలో లభించే కర్ర వెదురు, తాటాకులూ, మట్టీ పెంకులతోనే... అదీ 100 రూపాయల లోపే ఖర్చు చేయాలి సుమా! లాంటి గాంధీమార్క్ ఆంక్షలు విధించారు.

మారిస్ ఫ్రాయిడ్‌మన్ ఆనాటి పోలిష్ ఇంజినీర్ జమునాలాల్

గాంధీ వాడిన వస్తువులు



బజాజ్, మీరా, వల్లభాయ్ లాంటి వారు తల ఊపారు.

'బాపూ మా వూళ్ళో కాలిడటం మా అదృష్టం' అని హరిజనులానందించారు. సేగావ్... సేవాగ్రామ్ గా రూపుదిద్దుకుంది.

ఆది నివాస్ (తొలి ఆశ్రమం)

గాంధీగారు చెప్పినట్టే ఆశ్రమ నిర్మాణం సాగింది. తొలి ఆశ్రమంలో గాంధీతో పాటు సంత్ తుక్‌డోజీ మహారాజ్ (ఆయన భజనలు ఇప్పటికీ మరాఠీ జనాలకు ఆరాధ్య గీతాలు) ప్యారేలాల్ ఖాన్, అబ్దుల్ గఫార్‌ఖాన్ ఇతర ఆశ్రమవాసులతో పాటు కస్తూర్బా కూడా ఉండేవారు. పెద్ద హాల్ లాంటి నిర్మాణం. ఎక్కడా సిమెంట్, ఇనుము, ఆధునిక హంగులూ.. ఢంగులూ కన్పించవు. ఆశ్రమప్రాంతంలో! పేడా, మట్టితో అలికిన నున్నటి నేల, గోడ. గోడల మీద చిన్నచిన్న గూళ్ళు... వాటి చుట్టూ మీరాబేన్ స్వహస్తాలతో రచించి, చిత్రించిన తాటి చెట్లు నెమళ్ళూ.. ఓం.. డిజైన్లు.., చిన్నచిన్న వెదురు బద్దలున్న చిన్నారి కిటికీలు... పైన కప్పులో వెదుళ్ళూ, కర్ర దుంగలూ, పైన పాత జమానా కూనలు! 1942 ఉద్యమం ముచ్చట చరిత్రల్లా, ఆ గోడల మధ్యే సాగింది.

ఇయితే ఆశ్రమవాసుల మధ్య 'బా' బట్టలు మార్చుకోవడానికి ఇబ్బంది పడేది. వరండాలో భోజనాలు... ఉత్తరంవైపు గాంధీగారు నేలమీద కూర్చుండి భోజనం చేసేవారు అందరితో కలిసి. జనం సంఖ్య క్రమంగా పెరిగింది. 'బా' ఇబ్బందులూ పెరిగాయి. అది గమనించి 'బజాజ్' గాంధీని ఒప్పించి పక్కనే మరో గుడిసెలాంటి ఆశ్రమం నిర్మించారు. అదే 'బా-నివాస్'.

బా- నివాస్

గాంధీ 'బా'ను ఎంతగా ప్రేమించాడో రాసిన ఫలకాలు మాత్రమే అక్కడ ఉన్నాయి. ఆమెకోసం గాంధీ స్వహస్తాలతో వడికి, నేసిన చీర, జాకెట్, ఫాల్ ఇంకా అద్దాల బీరువాల్లో భద్రపరిచి ఉన్నాయి. పక్కనే 'బా' అలనాడు వాడిన 'స్నానాల గది'. అది చూసి మనలోని ఫైవ్‌స్టార్ హోటళ్లు మూర్ఛపోవడం ఖాయం. ఆశ్రమ వాసుల సంఖ్య పెరగడం.. శరపరంపరలుగా అతిథులు వచ్చేయడం వల్ల 'గాంధీ' రాతలకు, ప్రైవసీకి ఇబ్బందులు కలిగేవి. మీరా ఉండే కుటీరాన్ని మార్పులు చేర్పులు చేసి పక్కనే మరో కుటీరం ఆమె కోసం నిర్మించారు. తర్వాతి రోజుల్లో అది 'ఆఫీస్'గా మారింది.

బాపూ కుటి

ఉత్తరంగా చిన్న వరండా, దక్షిణంగా టాయ్‌లెట్, పడమట చిన్న షెడ్డులాంటి నిర్మాణం.. ఇవన్నీ గాంధీగారి కోసం నిర్మించబడ్డాయి. యావత్ ప్రపంచ ప్రర్యాటకులకు 'బాపు కుటి' ఆరాధ్యస్థలం. మనం చిత్రకారులం కాదుకానీ, చరిత్రను రచించిన 'శాంతిదూత' నివాసం





ఆత్మీయంగా, రెప్పవాల్చకుండా చేసే భక్తులం కదా! ఆదినివాస్, బా కుటి, బాపుకుటి మధ్యలో చతురస్రాకారంలో మైదానంలాంటి విశాలమైన ప్రదేశం ఉంది. ఆ ప్రాంతం అంతటా గులకరాళ్లు, ఇసుక దండిగా ఉంటుంది. పవిత్రమైన ప్రదేశం కాబట్టి చెప్పుల్లేకుండా నడవాలి.

వార్ధాలోని వేసవి తీవ్రత నుండి రక్షణకోసం ద్వారాలూ, కిటికీలకు తాటాకు పరదాల్లాంటివి అమర్చి నీళ్లు చల్లేవారట. కప్పులో గుడ్డతో చేసిన 'పంఖా'... అవన్నీ ఆనాటి పేదవారి సౌకర్యాలు. అంతటా ఏరికోరీ తెచ్చుకున్న పేదరికం. ప్రార్ధనా స్థలంలో ప్రతిరోజూ సాయంత్రం 6గంటలకు సర్వధర్మ ప్రార్ధన, ఆ పిదప అలనాటి రాజకీయాల గురించి 'గాంధీ ఉవాచ' సాగేవి. నేడు గాంధీగారు లేకున్నా ఆశ్రమ ప్రక్రియలన్నీ తూచా తప్పకుండా పాటిస్తున్నారు. ప్రార్ధనాస్థలం నుండి బాపుకుటి లోకి చిన్న ప్రవేశ ద్వారం ఉంది. దాని పక్కనే 1936లో ఆయన స్వహస్తాలతో నాటిన రావిచెట్టు నేడు చరిత్రను జీర్ణం చేసుకున్న కురువృద్ధుడిలా ఇంకా నిలిచి ఉంది. దాని పక్కనే కస్తూర్బా నాటిన పచ్చపచ్చటి బహుళవృక్షం ఉంది. ఇకా పచ్చగా నాలుగైదు గల్లీల్లాంటి వరండాలో ఎడంపైపు అద్దాల బీరువాలో గాంధీగారి చేతికర్ర, చెక్క ఖడావులు (చెప్పుల్లాంటివి) ఉన్నాయి. నేలనిండా ఈత చాపలు...లేదా తాటాకు చాపలు. గోడలన్నీ మట్టివే. నున్నగా అందంగా మీరాబేన్ చిత్రకళతో నిండుగా! చిన్న తెల్లటి ఖద్దరు కప్పిన పరుపు... నిండైన దిండు. పక్కనే అతిమామూలైన చిన్న చెక్కల అల్మారా.. అందులో సర్వధర్మప్రతీకాత్మకు నిదర్శనంగా భగవద్గీత, బైబిల్, ఖురాన్ ధర్మ గ్రంథాలు. చిన్న చెక్క స్టూళ్లు, చిన్న అట్టపెట్టె. కిటికీలోంచి జనం తొంగి చూస్తూ 'బాపూ... బాపూ' అని పరవశించేవారు.

అతాకిడినుండి రక్షణగా అద్దం, దోమతెర బిగించారు. పక్కనే చిన్న గల్లీలాంటి గది. అది ఆయన కార్యదర్శి మహాదేవ్ భాయ్ కూర్చుండే స్థలం. ఇప్పుడక్కడ అద్దాల బీరువాలో గాంధీగారు వాడిన కట్టుడు పళ్ల డబ్బా, మంచినీళ్ల సీసా, జపమాల, ప్రథమ చికిత్స పెట్టె, పెన్ స్టాండ్, సూది దారం ఉన్న డబ్బా, అద్దాలు... అన్నీ భద్రపరిచి ఉన్నాయి. పక్కనే ద్వారం. మనం బయటకు తొంగి చూస్తే ఆయన 'సన్ బాత్' చేసే స్థలం కన్పిస్తుంది. అక్కడ ఉండే పెద్ద చెట్టు నేడు కాలగర్భంలో కల్సిపోయింది. మనం అక్కడే నిలబడి కుడివైపు తిరిగి చూస్తే గాంధీగారి వెదురు, కర్రముక్కల రిఫ్రిజిరేటర్ కనిపిస్తుంది. అందులో పండ్లు పెట్టుకునేవారట. కొంతమంది కర్రబిగం తీసి వాసన చూస్తూ... 'అరేయ్! ఖర్జూర పండ్ల వాసన వస్తోందిరోయ్...! లోపట చల్లగున్నది' అని ట్రాన్స్‌లో పడ్డట్టు మురిసిపోవడం ఒక అద్భుతమైన, అందమైన గమ్మత్తు ఫీలింగ్.

మనం మళ్లీ కుడి వైపు తిరుగుదాం. నేల కాస్తంత సిమెంట్ తాపడం చేసినట్టు కన్పిస్తుంది. రాజకుమారి అమృత్ సర్ గారాల పట్టి... ఆగర్భశ్రీమంతురాలు. దుమ్ము అంటే అస్సలు పడదు. ఆమె అక్కడ కొన్నాళ్లున్నారు. ఆమె కోసం అది స్పెషల్ అరేంజ్‌మెంట్... కానీ పుస్తకాలు, కాగితాలకోసం అల్మరా కావాలంటే అలనాటి గాంధీగారి ఉత్తరప్రత్యుత్తరాల్లో




సేవాగ్రామ్‌లో భోజనశాల

ఖర్చువుద్దీ అని తాత్సారం చేశారు. ఆమెకు అల్మరా దొరకలేదు కానీ, పుస్తకాలకోసం పైన ర్యాక్‌లు సిద్ధమైపోయాయి. అన్నట్టు 'హెవీ వెయిట్ గాంధేయులు' నేలపై కూర్చోలేక పోయేవారు. వారికోసం సహృదయతతో ఒక చెక్క మోడా స్టూల్ ఉంది. ప్రస్తుతం అటకెక్కింది. గాంధీగారిదంతా 'గరీబోళ్ల సంసారం'... అవతలి వారికి 'పిసినిగొట్టు వ్యవహారం'. ఈ గదిలోంచి ఎడమవైపుకు తిరుగుదాం.

అది గాంధీగారి దృష్టిలో పవిత్ర మందిరం...! 'టాయిలెట్'. ఆయన దాన్ని ఎంత పరిశుభ్రంగా ఉంచేవారో... బస్‌స్టాండ్, రైల్వే టాయిలెట్‌లో సాహిత్యం సృష్టించే ఈ తరం సృజనాత్ములు ఒక్కసారి చూడాల్సిందే! పక్కనే చదువుకోడానికి, కాయితాలూ, పేపర్లూ పెట్టుకోడానికి నల్లటి అందమైన చెక్కడబ్బా ఇంకా చెక్కు చెదరకుండా ఉంది. సెప్టిక్ ట్యాంక్ లెట్రిన్. బాపూ లేనప్పుడు బెంగాల్లోని ఉషాగ్రామ్‌కు చెందిన ఇ.సి. విలియమ్స్ 1941లో స్వయంగా కట్టాడు. గాంధీగారు తిరిగివచ్చి గోల చేశారు.... డబ్బు వృధా చేశారని.

ఆనాటి తెలివైన పెద్దోళ్లు తల గోక్కున్నారు. తంటాలు పడ్డారు. ఆలోచించారు. "...సరే..! బాపూజీ...! మార్చేద్దాం మరి..! కానీ, ఖర్చువుద్దీ... అన్నారు. గాంధీగారు తలెత్తి 'ఆఁ! మళ్లీ ఖర్చా...! వద్దులే... ఉండనీ... అన్నారు. వాళ్లు నిట్టూర్చారు. మనం అవన్నీ చూసి పక్కనే ఉన్న బిందెలూ, నీటిపాత్రలూ ఆ పక్క ఉన్న చెక్క వెదురు మంచం. మసాజ్ టేబుల్ చూసి కాసేపు బిత్తరపోతాం. ఆలోచిస్తాం...! ఆయన సింప్లిసిటీ గమనించి తడి కళ్లతో తలవంచి దండం పెట్టుకుంటాం. ఆ చిన్న గుడిసెలో భారతదేశపు స్వాతంత్ర్య చరిత్ర బంగారు అక్షరాలతో రచించబడింది. నెహ్రూ, పటేల్, కృపలానీ, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, మరెందరో కలిసి 'భారత్ చోడో' ఆలోచనలు పండించి సాగించిన ఉద్యమస్థానం అది. పక్కనే అలనాటి గాంధీగారి ఆఫీస్, టెలిఫోన్ (నెం11). దాన్ని బంధించే చెక్కపెట్టె. అన్నీ కాపాడి ఉంచారు ఇంకా.

గాంధీ సహధర్మచారిణి 'బా' ఆత్మీయుడైన మహాదేవ్ భాయ్ ఆగాఖాన్ పాలెస్(పూణే)లో మరణించారు. బా దైవ భక్తురాలు. అక్కడి తులసి మొక్కను జ్ఞాపకంగా తన 75వ పుట్టిన రోజున ప్రార్థనా మందిరంలో నాటారాయన. ఆ మందిరానికి ఇసుక, రాళ్లనేల గచ్చు... కప్పు నీలాకాశం. ఇప్పటికీ ఆ రెండు తులసిమొక్కలు ప్రార్ధనా స్థలం పక్కనే పలకరిస్తుంటాయి. దాని వెనుక ఉంది 'ఆఖరు నివాసం'. అది తొలుత జమునాలాల్ బజాజ్ నివాస స్థానం. శాంతిదాస్, లార్డ్ లోధియన్, మహాదేవ్ భాయ్, ప్యారేలాల్ అక్కడే ఉండేవారు. ఆఖరాఖర్న గాంధీగారు అక్కడే ఉండి ఆ పిదప ఢిల్లీకివెళ్లి 30 జనవరి 1948 నాడు నాథూరామ్ గాడ్సే తుపాకి గుళ్లకు బలైపోయారు. తిరిగి 'ఆశ్రమానికి రాలేకపోయిన జ్ఞాపకంగా దాన్ని 'ఆఖరు నివాసం' అని పేరు పెట్టుకున్నారు.

దానికి దక్షిణంగా అలనాటి వంటిల్లు 'రసోయీ ఘర్' ఉంది. కాలక్రమేణా దాని ఆకారం వృద్ధి చెందింది. నేటి నాయకుల్లా తినేవారు పెరగటం కాదు. గాంధేయ శ్రద్ధాజనులెక్కువయ్యారన్నది కారణం. గాంధీ

స్వయంగా చేత్తో తిప్పిన 'పెద్ద రాతి తిరగలి' ఇంకా చెక్కు చెదరకుండా ఉంది. అలనాటి వంటశాల, అల్మరాలు ఇంకా భద్రంగా ఉన్నాయి. నేటి ఆశ్రమవాసీయులకు (సాధకులకు) భోజనం అందిస్తున్నది. ఆశ్రమపరిసరంలో ఉత్తరంగా 'కిషోర్ నివాస్' (అయన సెక్రెటరీకి ఆస్తమా ఉండేది. అందువల్ల అది కుటీరంగా కాకుండా పక్కా నివాసంగా కట్టబడింది) ప్రస్తుతం అది 'గాంధీ ఆశ్రమం కార్యాలయం'.

ఎదురుగా - కుష్టువ్యాధి సోకిన సంస్కృత పండితుడు 'పరుచురే శాస్త్రి' కుటీరం. ఆయన గాయాలను స్వహస్తాలతో శుభ్రంచేసి పరిచర్యలు చేశారు గాంధీజీ. అంతేకాదు, ఆశ్రమంలోని పెళ్లిళ్లకు ఆ రోజుల్లో శాస్త్రిగారే పురోహితులు. పడమటివైపు మహాదేవ్‌భాయ్ నివాసం... ఆయన సపరివారంగా ఆశ్రమ పరిసరాల్లో నివశించిన గాంధేయుడు. దాని వెనక వరుసగా అలనాటి కార్యకర్తల కోసం నివాస సముదాయం... ఇంకా ఉంది. ముఖ్య ప్రవేశద్వారం పక్కనున్న నివాసాల్లో ఆశ్రమంలోని స్త్రీలు ఉంటారు. కిషోర్ నివాస్‌కు అవతల 'నయీ తాలీమ్' (నూతన శిక్షణా పద్ధతి) సంబంధించిన నివాస స్థానాలు, క్లాసుగదులూ ఉన్నాయి. దక్షిణ ఆఫ్రికాలో గాంధీకి అత్యంత ఆత్మీయుడు 'రుస్తుమ్ జీ'.... ఆయన అబ్బాయి శ్రీజాల్ భాయ్. ఆశ్రమం ఒక పవిత్ర స్థలం. దర్శకులు వేలల్లో... కొందరికైనా నివాసం కల్పించాలని ఆయన 'రుస్తుం భవన్' నిర్మించారు. దాని పక్కనే కాస్తింత కొత్త పోకడలతో నిలిచి ఉంది బజాజ్ నివాస్...

ఉదయం 4 గంటల నుండి సాయంత్రం 6 గంటల ప్రార్థన దాకా ఇంకా గాంధీ తత్వాలను కాపాడుతున్నారు ఆశ్రమవాసీయులు. ప్రస్తుతం గాంధీ ఆశ్రమం అధ్యక్షులు గడ్కరీ గారు. నాగపూర్ నివాసి, లాయరు, గాంధేయుడు పెద్దమనిషి. కార్యదర్శిగా ఎన్నుకోబడ్డ యువకుడు వినోద్ స్వరూప్.. ఝూర్ఖండ్ ప్రాంతీయుడు. పెదవులపై చెరగని చిరునవ్వు. ఎదనిండా సాత్వికత... మనస్సంతా గాంధీమయం.

పూటకోరకం తిని, టైంపాస్ వ్యవహారంగా ఆశ్రమాన్ని చూసే మనలాంటి అత్యాధునికులకైనా

'ఓహ్! దిసీజ్ ది ల్యాండ్ ఆఫ్ ది గ్రేట్ గాంధీ...' అనే పాశ్చాత్యులకైనా ఓపిగ్గా గాంధీ జీవిత సారాన్ని, సౌమ్యాన్ని హుందాగా అర్థమయ్యేలా చెప్పే వినోద్ స్వరూప్ లాంటి వారిని చూస్తే ఎవరికైనా అన్పించక మానదు... ఖద్దరు గుడ్డలు ధరించి కాసేపు గాంధీ నడిచిన సేవాగ్రమ్ ఆశ్రమం పుణ్యభూమి మీద నడిచి పునీతం కావాలని'...

ఎంత అవునన్నా కాదన్నా.... మనది గాంధీ పుట్టిన దేశం! మనలో అంతో ఇంతో 'గాంధీ' ఉండడా ఏమి?!

మౌన సాక్షి

న్యూఢిల్లీలోని 'తీస్ జనవరి మార్గ్'కు ఆ పేరు ఎలా వచ్చిందో చాలా మందికి తెలియదు. జాతిపిత మహాత్మా గాంధీ, తన జీవితంలోని చివరి 144 రోజులను ఈ వీధిలోని బిర్లా హౌస్‌లో గడిపారు. జనవరి, 30 - 1948న నాథూరాం గాడ్సే తుపాకీ నుండి వెలువడ్డ బుల్లెట్లకు గాంధీజీ నేలకొరిగింది ఇక్కడే. చరిత్రలోని ఈ విషాద ఘట్టానికి, 'తీస్ జనవరి (30, జనవరి) మార్గ్' ఇప్పటికీ మౌన సాక్షే. దేశ స్వాతంత్ర్య పోరాటం ముగిసిన తర్వాత జిడి బిర్లా ఆహ్వానం మేరకు తన శేష జీవితాన్ని 'బిర్లా హౌస్'లో గడపడానికి గాంధీజీ నిశ్చయించుకున్నారు. సెప్టెంబర్ 9, 1947 నుండి జనవరి 30, 1948 వరకూ ఆయన ఇక్కడ జీవించారు. 1971లో ఈ బంగ్లాను బిర్లా గ్రూపు నుండి కేంద్ర ప్రభుత్వం తన స్వాధీనంలోకి తెచ్చుకుంది. అనంతరం 'గాంధీ స్మృతి' పేరుతో జాతిపిత గాంధీ జాతీయ స్మారక మందిరంగా దీన్ని తీర్చిదిద్దారు. 1973, ఆగస్టు 15న దీనిని జాతికి అంకితం చేశారు. ప్రధాని అధ్యక్షతన పనిచేసే 'గాంధీ స్మృతి మరియు దర్శన్ సమితి-జిఎస్‌డిఎస్' ఈ భవన వ్యవహారాలను పర్యవేక్షిస్తుంది. గాంధేయ సిద్ధాంతాన్ని ప్రచారం చేసే బాధ్యత కూడా ఈ సంస్థదే. దేశ, విదేశ పర్యాటకులతో నిత్యం రద్దీగా ఉండే గాంధీ స్మృతి, మహాత్ముని ఆశయాలను, ఆచరణను నేటి తరానికి పరిచయం చేస్తోంది. గాంధీ మ్యూజియంతో పాటు ఇటీవలే ఏర్పాటు చేసిన మల్టీమీడియా ఎగ్జిబిషన్ ఈ భవనంలోని ప్రధాన ప్రత్యేకతలు. తన జీవిత చరమాంకంలో గాంధీజీ ఉపయోగించిన వస్తువులు, సేకరించిన పుస్తకాలను ఇక్కడ నేటికీ భద్రంగా ఉంచారు. భవన ప్రవేశద్వారం పక్కన ఉండే గాంధీజీ, కస్తూర్బాల మైనం విగ్రహాలు జీవకళతో చూపరులను విశేషంగా ఆకట్టుకుంటాయి. 6 వేలకు పైగా ఉన్న మహాత్ముని అరుదైన ఫోటోలను ఇక్కడ చూడవచ్చు. గాంధీజీ చేతిరాతతో ఉన్న అరుదైన లేఖలు, సందేశాలు, వ్యాసాలను కూడా మనం చూడొచ్చు. భవనం మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన మల్టీమీడియా ఎగ్జిబిషన్ అన్ని వయసుల వారినీ విశేషంగా ఆకర్షిస్తోంది. గాంధీజీ జీవితం, స్వాతంత్ర్య పోరాటం, సత్యశోధనకై మహాత్ముని ఆరాటం తదితర అనేక అంశాలను.., అత్యాధునిక ఆడియో, వీడియో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వివరిస్తోన్న తీరు అద్భుతం. సుమారు పదికోట్ల రూపాయల వ్యయంతో తీర్చిదిద్దిన ఈ ఎగ్జిబిషన్, సందర్శకులకు సరికొత్త అనుభూతిని అందిస్తోంది. ఇక్కడ ఏర్పాటు చేసిన ఒక కంప్యూటర్ స్క్రీన్‌పై గాంధీజీ జీవితానికి సంబంధించిన వివిధ దశల సమాచారం ఉంటుంది. సందర్శకులు చేతి స్పర్శతోనే ఈ సమాచారాన్ని పొందవచ్చు. ఈ-చరఖా, ఈ-హార్మోనియం గాంధీజీ



సందేశాలను శ్రావ్యంగా వినిపిస్తాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒక రైలులో గాంధీజీతో పాటు మనమూ 'భారత దర్శన యాత్ర' చేయవచ్చు. ఇలా చెప్పుకుంటూపోతే ఇక్కడి వింతలు ఎన్నెన్నో. గాంధీ రచించిన పుస్తకాలు, వివిధ సందర్భాల్లో రాసిన వ్యాసాలు, అరుదైన ఇతర డాక్యుమెంట్లను ఇక్కడి పుస్తకాలయంలో అమ్మకానికి ఉంచారు. ఖాదీ, గ్రామీణ ఉత్పత్తుల విక్రయం కోసం మరొక ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. భవనం వెనుక భాగంలో నాడు గాంధీ ఉపయోగించిన ప్రార్థనా ప్రాంతాన్ని ఇప్పటికీ అదేవిధంగా పరిరక్షిస్తున్నారు. భవనం నుండి ప్రార్థనా స్థలం వరకూ గాంధీ నడిచి వెళ్లిన మార్గాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. గాడ్సే బుల్లెట్ల వర్షంలో గాంధీ మరణించిన ప్రాంతంలో ఒక అమరజ్యోతి స్థూపాన్ని ఏర్పాటు చేశారు. గాంధీ స్మృతిలో ఇప్పటికీ పలువురు స్వచ్ఛందంగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు ఎవరైనా వారంలో కొన్ని రోజుల పాటు లేదా సంవత్సరంలో కొంతకాలం పాటు ఇక్కడ స్వచ్ఛందంగా పని చేయవచ్చు. మొత్తంగా జాతిపిత జీవితంపై ఒక సమగ్ర అవగాహన రావాలంటే ఒక్కసారైనా గాంధీ స్మృతిని దర్శించాల్సిందే.

- జయప్రకాష్, ఢిల్లీ.

హిప్నో కమలాకర్
ఫోన్ నెం:9390044031



ఆమెకోసం అన్నీ మానుకున్నా...

నేను డిగ్రీ (బి. ఎస్సీ) రెండవ సంవత్సరం చదువుతున్నాను. నేను ఒక అమ్మాయిని ప్రేమిస్తున్నాను. ప్రేమించినప్పటి నుంచి ఎంతో పట్టుదలతో చదువుతున్నాను. వ్యక్తిగతంగా నాకున్న కొన్ని చెడు వ్యసనాల్ని, అలవాట్లని మార్చుకున్నాను. తనకూ నేనంటే ఇష్టమే. నా స్నేహితులు నన్ను నిరాశ పరుస్తున్నారు. నేను మంచి ఉద్యోగం సంపాదించి వాళ్ళ బాబాయిని కలవాలనుకుంటున్నాను. దయచేసి నా సమస్యకు నేను ఎంచుకున్న మార్గం సరైనదో కాదో చెప్పండి.

జమాల్ -కడప

అనంతమైన విశ్వసనీయతకు, బేషరతయిన స్వీకారానికి పునాది ప్రేమ. ఈ రెండు అభిప్రాయాలు మనసులో ఏర్పడితే అది ఖచ్చితంగా ప్రేమగా పరిణతి పొందుతుంది. ఎవరో చెప్పిన ప్రతిపాదనలకు భయపడకండి. స్వీకరించే గుణంతో అంగీకరిస్తే మీలో ప్రేమ బలంగా వున్నట్లే! అసలైన ప్రేమలో ఇతరుల మనోభావాలకు చోటు వుండదు. కోర్కె, ప్రేమ రెండూ కలబోసి ఉండాలి. ఎవరి గురించి పట్టించుకోకుండా నీవు మంచి ఉద్యోగం సంపాదించిన తరువాత వెళ్ళి వాళ్ళ బాబాయిని కలువు. మీ ఇద్దరి ఓపిక, నమ్మకమే మిమ్మల్ని కలుపుతుంది. దేనికి భయపడకుండా ధైర్యంగా వుండటమే ప్రేమ. ఆల్ దిబెస్ట్.

మనసంతా ఆమే

నేను టెన్త్‌లో ఉన్నప్పుడు ఒక అమ్మాయిని ప్రేమించాను. ఇప్పటికి ప్రేమిస్తూనే ఉన్నాను. కానీ అది నా వైపునుండి మాత్రమే. ఇప్పుడు నేను బి.ఎస్.సి మొదటి సంవత్సరం చదువుతున్నాను. నేను ఇంటర్ అయిన తరువాత ఎంసెట్ రాశాను. కానీ అందులో నాకు మంచి ర్యాంకు రాలేదు. ఈ మధ్యకాలంలో చదివినదేదీ ఎక్కువగా గుర్తు ఉండడంలేదు. కాలేజీకి సరిగ్గా వెళ్లడం లేదు. పాఠాలమీద శ్రద్ధ ఉండటం లేదు. నేను అమ్మాయిని మర్చిపోవాలని ప్రయత్నిస్తున్నాను. కానీ మరిచిపోలేక పోతున్నాను. నేను బాగా చదవాలని అనుకుంటాను. కానీ ఎందుకో చదవలేకపోతున్నాను. సమాధానం చెప్పగలరు?

కిరణ్, బాపట్ల.

చదువుపై ఆసక్తి పెరగాలంటే ముందుగా దానివల్ల వచ్చే లాభాలు నీ మెదడుకి సరిగ్గా అందజేయాలి. ప్రేమించటం తప్పు కాదు. కాని అది రెండు వైపుల నుంచీ జనగనిదే ఫలితం లేదు. నీది ఏకపక్ష ప్రేమ అయినప్పుడు ఏంటి ప్రయోజనం ?అదీగాక నువ్వు ముందు ఆర్థికంగా స్థిరపడితే తప్ప ఏ అమ్మాయి నిన్నంత సులువుగా అంగీకరించదు. ఒక కాగితంమీద చదవటం వలన భవిష్యత్తులో నీకు కలిగే లాభాలను ఒకవైపు... చదువిక్కడితో ఆపేస్తే నీ భవిష్యత్తెలా ఉండబోతుందో మరొకవైపు రాసుకొని క్షుణ్ణంగా పరిశీలించు. ప్రేమకు క్లైమాక్స్ పెళ్లి అని నిర్ధారించుకొన్నావు. కాబట్టి ఒక్క విషయం గుర్తుంచుకో. ప్రేమ కొన్ని సంవత్సరాలపాటు కొనసాగితే పెళ్లి జీవితం పదుల సంవత్సరాలు ఉంటుంది. అంతకాలం సుఖంగా ఉండాలంటే ఆర్థిక స్వాతంత్ర్యం ముఖ్యం. నీకాళ్ళ మీద నువ్వు నిలబడేలా ప్రయత్నించు. మిగతావన్నీ వాటంతటవే సర్దుకొంటాయి.

ఆ విషయం చెప్తే మంచిదేనా?

నాకు పెళ్లయి మూడు నెలలవుతోంది. కానీ చదువుకునే రోజుల్లో ఒకబ్బాయిని ప్రేమించి తప్పు చేశాను. అది అనుక్షణం నన్ను చిత్రవధకు గురిచేస్తోంది. నా భర్తకు చెప్పాలనుకుంటున్నాను. అలా చెప్పడం మంచిదా! కాదా! సలహా ఇవ్వగలరు.

ఓ సోదరి -దిల్‌సుఖ్‌నగర్.

పెళ్లికి ముందు ఎవరినో ప్రేమించడం, పరిస్థితులు అనుకూలిస్తే ప్రేమించిన వ్యక్తినే పెళ్లి చేసుకోవడం, అనుకూలించకపోతే మరొకరిని వరించడం చూస్తుంటాం. తప్పదు. కొన్ని కొన్ని మనం ఊహించినట్టు యథాతథంగా జరగకపోవచ్చు. గత కాలానికి చెందిన జరిగిపోయిన సంఘటనలను ఇప్పుడు మనం ఏమీ చేయలేనట్లే రేపు జరగబోయే వాటి విషయంలోనూ ఏమీ చేయలేం. ముఖ్యంగా దాంపత్య జీవితానికి ఇది ఎక్కువగా వర్తిస్తుంది. మగవాళ్ళు పెళ్లికి ముందే ప్రేమ 'గ్రథం' నడిపిన భార్యను నిత్యం వేధింపులకు గురిచేయవచ్చు. అసలు ఆ విషయాన్ని సహించలేరు. కాబట్టి ఈ విషయం చెప్పడం వల్ల చిక్కుల్లో పడతారు. ఈజీగా తీసుకునే వాళ్లయితే ఫరవాలేదు. మగవాడు కోరుకున్న ఉద్యోగం, కోరుకున్న విధంగా లభించకపోయినా అంతగా బాధపడరు. కానీ వైవాహిక జీవితం విషయానికి వచ్చేసరికి అతని ఆలోచనా సరళి దీనికి భిన్నంగా వుంటుంది. మీరు వర్తమానంలో జీవించడం అలవర్చుకుంటే పలు రకాల మానసిక సమస్యల నుంచి బయటపడి వైవాహిక జీవితాన్ని ఆహ్లాదకరంగా గడపడానికి తోడ్పడుతుంది. ఆల్ దిబెస్ట్.

ప్రేమిస్తున్నట్టేకదా....

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే సమయంలో నాకు ఒకమ్మాయి పరిచయం అయింది. నేను ఆ అమ్మాయి పేరు అడిగినపుడు నవ్వి వెళ్లిపోయింది. ఆ అమ్మాయి హాస్టల్‌లో వుండేది. వాళ్ల ఊరు వెళ్లిపోయింది. ఆ అమ్మాయి నన్ను ప్రేమిస్తోందనుకుంటున్నాను. ఆ అమ్మాయి ఊరు వెళ్లి విషయం చెప్పాలనుకుంటున్నాను. దీనికి మీ పరిష్కారం చెప్పండి.

బి. అశోక్‌కుమార్, నల్గొండ.

టీనేజీ పిల్లలు రొమాంటిక్ లవ్... అంటే కాస్త ప్రేమ, కాస్త సెక్స్ కలిపి వున్న ప్రేమ వ్యవహారాల పట్ల మక్కువ చూపుతారు. పైకి మాత్రం మాది ఎవరూ విడదీయలేని ప్రేమ అంటూ అయోమయ పరిస్థితులకు లోనవుతుంటే, మరికొందరు తమ తల్లిదండ్రులకు విషాదాన్ని మిగిల్చే తీరాలకు చేరుకుంటున్నారు. ఈ వయసులో ప్రేమ అవసరమా! చదువు అవసరమా! ఒక్కసారి ఆలోచించు. నీవు అక్కడికి వెళ్లి చెబితే నీ పరిస్థితి హాస్పిటలే! కనీసం ఆ అమ్మాయి ఎవరో తెలియదు. ఆమెతో నీవు మాట్లాడలేదు. కాబట్టి నీ ఆకర్షణను పక్కనపెట్టి బుద్ధిగా చదువుకుని గొప్పవ్యక్తి అయిన తర్వాత అప్పుడు వెళ్లి నీ విషయం చెప్పు. అప్పటి వరకు నీ ప్రేమను నీ దగ్గర జాగ్రత్తగా వుంచుకో. గుడ్‌లక్.



ఆరోగ్యం

గర్భిణుల్లో నడుంనొప్పి

డాక్టర్ బిఎస్‌వి రాజు
స్పైన్ సర్జన్
మైత్రి హాస్పిటల్స్
అమీర్‌పేట్
హైదరాబాద్. ఫోన్ : 9395305571

గర్భిణిగా వున్నప్పుడు మహిళలు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటారు. మంచి ఆహారం తీసుకోవడం, మందులు వేసుకోవడం, క్రమం తప్పకుండా డాక్టర్‌ను కలవడం వంటివి చేస్తారు. కానీ ఈ సమయంలో వచ్చే నడుంనొప్పిని మాత్రం నిర్లక్ష్యం చేస్తారు. అందరికీ వచ్చేదే కదా అని భావిస్తారు. నడుం నొప్పి వల్ల ఏ పనీ సరిగా చేయలేరు. పనులు చేయకపోవడం, వ్యాయామం లేకపోవడం వల్ల సుఖప్రసవం సాధ్యం కాదు. అనివార్యంగా సిజేరియన్ చేయించుకోవాల్సిందే. తీవ్ర నడుం నొప్పితో బాధపడేవారిలో కొందరికి మాత్రం శస్త్ర చికిత్స చేయాల్సిందేనని అంటున్నారు నిపుణులు. గర్భిణుల్లో నడుం నొప్పి ఎందుకొస్తుంది? దాని నివారణ ఎలాగో తెలుసుకుందాం...

గర్భిణుల్లో నడుం నొప్పి రావడం సహజం. 70 శాతం మంది గర్భిణుల్లో ఎక్కువ, తక్కువ వుండొచ్చు. ప్రతి నలుగురిలో ముగ్గురు ఈ సమస్యను ఎదుర్కొనేవారే. ఎందుకంటే ఈ సమయంలోనే శరీరం బరువు పెరుగుతుంది. 80 శాతం మంది గర్భిణుల్లో నడుం నొప్పిని నివారించొచ్చు. సాధారణంగా మూడో నెలలో 50 శాతం మంది గర్భిణుల్లో నడుం నొప్పి ఎక్కువుంటుంది. ఈ నొప్పి వల్ల చాలా మంది పనులు చేయలేరు. మూడొంతుల మందిలో మొదటి నెలలోనే ఈ నొప్పి కనిపిస్తుంది.

కారణాలేంటి ?

పొత్తి కడుపు కింద వుండే కటివయలం (పెల్విక్) భాగంలో నొప్పి వస్తుంది. ప్రసవం తర్వాత కూడా ఇక్కడ నొప్పిగా వుండొచ్చు. అవసరమైనదానికంటే ఎక్కువ బరువు పెరిగిన వారికి, సరిగా నిల్చోవడం, కూర్చోవడం, పడుకోవడం, బరువులెత్తడం చేయకపోవడం వల్ల కూడా నడుం నొప్పి వచ్చే అవకాశముంది. కండరాలు బలంగా లేకపోవడం వల్ల, బరువు పెరగడంతోపాటు నడుం దగ్గర, పొట్ట దగ్గర బరువు పడడం వల్ల వెన్నుపూస ఎక్కువగా వంగుతుంది. దీనికి తోడు గర్భధారణ సమయంలో విడుదలయ్యే కొన్ని హార్మోన్లు కూడా నడుంనొప్పికి కారణమవుతాయి. అయితే సరైన జాగ్రత్తలు తీసుకుంటే నడుం నొప్పి వచ్చిన 90 శాతం మందికి తర్వాత మళ్లీ నడుం నొప్పి రాదు. కొంత మంది బరువు అధికగా పెరగడం, అడ్డగోలుగా బరువులెత్తడం వల్ల వెన్నెముకలోని డిస్క్



సమస్య వల్ల కూడా నడుం నొప్పి వస్తుంది.

నివారణ ఎలా?

స్పైన్ స్పెషలిస్ట్ సలహా మేరకు వారు సూచించిన వ్యాయామాలు చేయాలి. ఇవీ కండరాల్లో పటుత్వాన్ని పెంచుతాయి. తరచూ ఒకే భంగిమలో కూర్చోకుండా అప్పుడప్పుడు రిలాక్స్‌గా కొద్ది సేపు అటూ, ఇటూ నడవాలి. పడుకునేటప్పుడు కాళ్ల మధ్య దిండును పెట్టుకోవాలి. నడుం నొప్పిగా వుంటే వేడినీళ్ల కాపడం లేదా ప్లాస్టిక్ కవర్‌లో ఐస్ ముక్కలు వేసుకుని నడుం వద్ద పెట్టుకోవాలి. నొప్పి తగ్గడానికి ప్రెగ్నెన్సీ సపోర్టర్‌ను డాక్టర్ సలహా మేరకు వాడొచ్చు. మందులు వాడే ముందు డాక్టర్‌ను సంప్రదించాలి. నడిచేటప్పుడు, కూర్చునేటప్పుడు, పడుకునేటప్పుడు, ఇతర పనులు చేసేటప్పుడు సరైన భంగిమను అలవాటు చేసుకోవాలి. వంకరగా కూర్చోకూడదు. వీలైనంత వరకు నిపుణుల సలహా ప్రకారం వ్యాయామాలు చేయాలి. సాధారణ వ్యక్తులు నొప్పుల కోసం మందులు వాడినట్లు వీరు వాడుకూడదు. ఫిజియోథెరపీ కూడా చేయించుకోవాల్సి వస్తుంది. దీనికితోడు ఆయింట్‌మెంట్ కూడా వాడొచ్చు. అప్పటికీ నొప్పి తగ్గకుంటే వైద్యుని సలహా మేరకు మందులు వాడాలి. మామూలుగా నడుం నొప్పి వస్తే మొదట మందులు వాడుతూ ఫిజియోథెరపీ చేయించుకోవాలి. నెలరోజులు దాటినా అప్పటికీ నొప్పి తగ్గకుంటే ఎక్సరే లేదా సిటి స్కాన్ చేస్తారు. కానీ గర్భిణుల్లో నడుం నొప్పి ఎక్కువుండీ, తగ్గకుంటే ఈ పరీక్షలు చేయడం వీలుకాదు. ముఖ్యంగా మొదటి ఐదు నెలల్లో. వీటి వల్ల గర్భంలోని శిశువుకు హాని కలుగుతుంది. తప్పనిసరైతే గైనకాలజిస్ట్, స్పైన్ స్పెషలిస్టు సలహా మేరకు కేవలం ఎంఆర్ఐ పరీక్ష మాత్రమే చేయాలి. ఎందుకంటే ఎంఆర్ఐ పరీక్ష వల్ల రేడియేషన్ ప్రభావం వుండదు. అయితే ఇది ప్రతి ఒక్కరికీ చేయరు. ఈ పరీక్ష వల్ల సమస్య ఎక్కడుందో...కండరాల్లో, డిస్క్‌లో, వెన్నెముకలో... ఇలా అన్ని భాగాల్లో కచ్చితంగా గుర్తించే అవకాశముంది.

ఆపరేషన్ ఎప్పుడు చేస్తారు?

నడుం నొప్పి, నడుం నుంచి కాళ్లలోకి నొప్పి జారడం (సయాటికా), కాళ్లలో తిమ్మిర్లు, బలం తగ్గేవారికి, మలమూత్రాలపై నియంత్రణ కోల్పోయే వారికి, కదల్లేని పరిస్థితి వున్న వారికీ తప్పని పరిస్థితుల్లో ఆపరేషన్ చేస్తారు. చాలా సులభమైన శస్త్రచికిత్సలు అందుబాటులో వున్నాయి. ఆధునిక అనస్థీషియా టెక్నాలజీ ఉపయోగించి వెన్నుపూసకు సర్జరీ చేయొచ్చు.

కథ

మేడమ్ ప్రసూనాంబ

-వై.సుధా

కొత్తగా వచ్చిన ఇంగ్లీషు మేడమ్ ప్రసూనాంబ సన్నగా పొడుగ్గా అందంగా ఉండేది. రోజుకో కొత్తచీర కట్టుకుని ఒకేరకం మేచింగ్ ఆహార్యంతో కాలేజికి వచ్చేది. ఆరోజు డిగ్రీవిద్యార్థులకు మేక్‌బెత్ పాఠం చెబుతోంది. ఆమె ఇంగ్లీషు ప్రవాహంలా ఉంటుంది. నాన్‌స్టాప్ ఇంగ్లీషు ఆమె ప్రత్యేకత. ఆరోజు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను లోపలికి రమ్మని చెప్పి గోడ వద్ద నిలబడమని చెప్పింది. ఆ బృందంలోని రవి మాత్రం 'బస్సు ఆలస్యంగా రావడంవల్ల లేటయ్యాను. బస్సులో నిలబడి వచ్చాను. ఇక్కడ నిలబడలేను' అని చెప్పాడు. చెబుతున్నపాఠం ఆపేసి ఇంగ్లీషులో విపరీతంగా తిట్టిపోసింది. అవి వింటూనే కళ్లు తిరిగి అలా నేలమీదపడిపోయాడు రవి. అంతే విద్యార్థులందరు కలిసి ఎత్తిపట్టుకుని బెంచిమీద పడుకోబెట్టి ముఖంమీద నీళ్లుచల్లారు. తేరుకుని లేచాడు. సన్నగా పీలగా ఉన్న రవిని చూసి మేడమ్ ఎందుకో జాలిపడింది.

"రవీ నీకు కుదుటపడ్డాక నారూమ్‌కి వచ్చికలువు. నాకు సెకెండ్ అవర్ లేదు" అంటూనే మెక్‌బెత్ పాఠం చెప్పి వెళ్లిపోయింది.

"రేయ్ రవీ ఆ ఇంగ్లీషు భూతం నిన్ను ఎందుకురా పిలిచింది. నిన్నెన్ని తిట్లు తిట్టిపోసింది. పెద్ద శాడిస్టు. అందుకే ఆమె మొగుడు లెక్కలు లెక్చరర్ పీకమొయ్య తాగి నిత్యం చావగొడుతుంటాడు. ఆఇంటికి పదో ఇల్లే నాఇల్లు. అందుకే నన్నేమి అనదురా!" చెప్పాడు.

రవి విని బదులీయకుండా ఊరుకున్నాడు. అప్పటికి కుదుటపడ్డాడు. లేచి తిన్నగా ఇంగ్లీష్ డిపార్టుమెంటు రూమ్‌కి వెళ్లాడు. అక్కడ ప్రసూనాంబ ఒంటరిగా కూర్చుని ఏదో బుక్ చదువుకుంటోంది. రవి అలికిడికి తలతిప్పి చూసి "ఇలా వచ్చి కూర్చో. లేకుంటే పడిపోగలవు" అని ఎన్నడూలేనిది నవ్వింది.

ఆమెకెదురుగా కూర్చుని "నాకు పైత్యవికారం ఉంది మేడమ్. అందుకే పడిపోయాను. మా బుక్‌షాపులో పగలంతా కూర్చుంటాను. సాయంత్రం ఇలా నైట్‌కాలేజికి వస్తుంటాను"అని చెప్పాడు.

"అంటే ద్విపాత్రాభినయం చేస్తున్నావా? నువ్వు ఏదో సాధిద్దామని చదువుకుంటున్నావా? వెరీగుడ్. అదేమిటి నీవు సెకెండ్‌ఇయర్ చదువుతున్నావు. కాంపిటీషన్ రివ్యూ మంత్లీ రెగ్యులర్‌గా ఫాలో అవుతుంటావా?" చాలా ఉత్సాహం కనబరుస్తూ అడిగింది.

"అవును మేడమ్ ఇందులో కేరళాకు చెందిన అంబిలీబాల రాసిన ఆర్టికల్‌కు ఫస్టుప్రైజ్ వచ్చింది. నాఫ్రెండ్స్‌కు చూపిద్దామని తీసుకుని వచ్చాను"అని ఆఆర్టికల్ చూపించాడు.

"ఎవరో రాస్తే నువ్వు నీవారికి చూపించడంకాదు. నీవే రాయాలి. నీవే ఆబహుమతి కొట్టాలి. అప్పుడు నీగురించి కాలేజి కోడైకూయాలి."

"రాయడం రాశాను. కానీ, సెలెక్టు కాలేదు.అయినా అంబిలీబాల బాగా రాసింది మేడమ్. నేను ఇంత బాగా రాయలేకపోయాను"

"నువ్వు రాసే కాంపిటీషన్‌కు చాలా దగ్గరలోకి వెళ్లిపోయావు. త్వరలో నీవు సాధించి తీరుతావు. బెస్ట్ ఆఫ్‌లక్. నీకున్న పైత్యం నాకూ ఉంది. దానికి విరుగుడు కడుపు ఖాళీగా ఉండకుండా చూసుకుంటే చాలు. అలా అని సుష్టుగా ఆరగించమనికాదు. నువ్వు పడిపోయావని బాధపడి నిన్ను ఇక్కడికి పిలిచాను. బాగా చదువుకో! గొప్పవాడివి కావాలని ఆశిస్తున్నాను. చదువుకున్న వారంటే నాకు ఇష్టం" చెప్పి పంపేసింది.

బయటికి వచ్చిన రవి నిట్టూర్చాడు. సన్నగా నవ్వుకున్నాడు. తాను కాంపిటీషన్ బుక్కు తెచ్చింది అందులో అంబిలీబాల అందమైనముఖం ఫ్రెండ్సుకు చూపించి ఆమె అడ్రసుకు ఒక లవ్‌లెటర్ రాద్దామనుకున్నాడు. తీరా ఇంగ్లీషులో రాయడం ఎవరికీ చేతకాక గ్రామర్‌లేకుండా టెలిగ్రామ్ ఇంగ్లీషుతో రాసి పోస్టుచేశారు.

ఆతరువాత మేడమ్ నాలుగైదుసార్లు ఆప్యాయంగా మాట్లాడింది. నెల తరువాత ఆమె నైట్‌కాలేజి నుంచి డే కాలేజికి వెళ్లిపోయింది. ఆమె రవికి మరి కన్పించలేదు. ఆమెను చూడాలనికూడా రవికి అన్పించలేదు. ఎందుకంటే ఆమెతో మాట్లాడితే చాలు వేరేసబ్జెక్టు మరి మాట్లాడదు. చదువులకోసం ఎంతసేపైనా మాట్లాడుతుంది. రవి చదువు అంతంత మాత్రమే. నలబైశాతం మార్కులవాడని మేడమ్‌కు తెలియదు.

ఒకరోజు బస్టాప్‌వద్ద రవి బస్సు దిగుతున్నప్పుడు మేడమ్ బస్సును కళ్లతో వెతుకుతూ కన్పించింది. ఆమె చేతిలో బ్యాగ్ వుంది. తనకోసమే చూస్తోందని తెలియని రవి నమస్తే మేడమ్ అని ఎదురెళ్లాడు. "రవీ నీకోసమే చూస్తున్నాను. రాఇలా! నీతో మాట్లాడాలి అని చేయి పట్టుకుని తీసుకుని వెళ్లి ఒకచోట ఆపి నన్ను ఎక్కడికైనా తీసుకుపో. లేకుంటే ఈమేడమ్ మరి బతకదు" అని ఎంతో ప్రయత్నంతో ఆపుకుంటున్నా ఆమెకు కన్నీళ్లు ఆగలేదు. రవి గతుక్కుమన్నాడు. ఏమడగాలో తెలియకుండా మిగిలాడు.

"నాభర్త... అదే మీలెక్కలు లెక్చరర్ తాగి నాపై ఇనుపరాడ్‌తో చంపడానికి వచ్చాడు. ఈరాత్రి ఆకొంపలో ఉంటే నన్ను చంపేస్తాడు. ఎక్కడికైనా తీసుకుపో!" అని రుమాల్‌తో కళ్లు తుడుచుకుంది.

"మాఇంటికి వచ్చేస్తారా? మానాన్న పెద్ద రౌడీటైపు. లెక్కలు లెక్చరర్ అక్కడికి వస్తే నాలుగు తంతాడు. పదండి మా అమ్మ మాచెల్లెళ్లు ఉంటారు. మీగురించి చెప్పాను. మీకు వచ్చిన ఇంగ్లీషుకు వాళ్లు చాలా ఆశ్చర్యపోయారు. మీరు ఎన్నాళ్లున్నా ఏమి అనుకోరు. మానాన్న నెలకు వందకేజీలబియ్యం కొంటాడు"

ఆమాటలకు ఎందుకో నవ్వింది. ఇద్దరూ కలిసి వెంటనే బస్సు ఎక్కేశారు. అంతసేపు మేడమ్‌పక్కనే కూర్చున్నా రవికి ముళ్లమీదున్నట్టుగానే ఉంది. కిందకి దిగాక బస్టాప్‌కు దగ్గరలో ఇంటికి ఇద్దరు చేరుకున్నారు. ఇంటి తలుపు తట్టే ముందు మేడమ్ మీరు మా ఇంటిలోవారు అడిగితే ఒక అబద్ధం చెప్పేయండి. రాత్రి లెక్చరర్లు లేనందున సెలవు ఇచ్చేశారు అనిచెప్పాలి లేకుంటే మానాన్నకు గొప్ప కోపం. నన్ను కాలేజి ఎగ్గొట్టానని చావగొడతాడు.అంతవరకు ఏదో ఆలోచనలో ఉన్న మేడమ్ కిసుక్కున నవ్వింది. ఇద్దరు ఇంట్లోకి వెళ్లారు.

"అమ్మా మాఇంగ్లీషు మేడమ్" అని పరిచయం చేశాడు. చదువుకుంటున్న చెల్లెళ్లు ఆనందంగా చూశారు. ఆరాత్రి ఆమెకు మంచి భోజనం పెట్టారు. పడుకునేందుకు ఒకగదిలో అన్నీ ఏర్పాటు చేశారు. హాయిగా నిద్రపోయింది. అలా నాలుగురోజులు ఆఇంటిలో తలదాచుకుంది.

మేడమ్ గదిలో ఉందంటే ఏదో బుక్ చదువుతూనో లేక రాసుకుంటూనో కన్పించేసరికి ఆఇంటిలోవారికి ఆమె పట్ల గౌరవం ఎక్కువయి పోయింది.ఆమె కథనం రవి, తల్లిదండ్రులకు చెప్పడంతో వారు ఆమెను చూసి జాలిపడ్డారు.

మేడమ్ వారికి తనగాధను చెప్పింది. "నిత్యం మాఇద్దరి మధ్య తగువులు ఉండనే ఉంటాయి. అతడు బాగా తాగి కొట్టి అదుపు చేయాలనుకుంటాడు. ఇంతకీ మాతగువులకు కారణం నేను పోస్టుగ్రాడ్యుయేషన్ చేశాను. దేశంనిండా ఉద్యోగాలు వెల్లువెత్తి ఉన్నాయి. నాకు ఈలెక్చరర్ పోస్టు ఏమాత్రం ఇష్టంగాలేదు.పలు ఉద్యోగపరీక్షలకు నావంతు ఎటెండు అవుతున్నాను. ఉన్నది చాలు మరో ఉద్యోగాన్వేషణ వద్దు అని మాఇద్దరి మధ్య గొడవ. మేజర్ సిటీలకు పోతే ఒకవైపు ఉద్యోగం మరో వైపు వేరే చదువులు చదువుకోవచ్చు అని నాఆశ. అలా వెళ్లొద్దు అని పోరుతాడు, కొడుతుంటాడు" చెప్పి ఏడ్చింది.

మేడమ్ అంటే ఆఇంట్లో వారికేకాదు ఆవీధిలో పలువురికి విషయం తెలిసి ఆమెను గొప్పగా చూశారు. నాలుగురోజులు ఆఇంట్లో ఉన్నా రవి ఆమెను పట్టించుకోకుండా బుక్‌షాపులో కూర్చుని మిగతా సమయాల్లో ఫ్రెండ్సుతో తిరుగుతూ గడిపేశాడు. ఇదే విషయాన్ని రవి తల్లిని అడిగింది మేడమ్."రవి ఈనాలుగురోజులు బుక్కు తీసినట్టులేదే. ఇలానే చదువుతాడా?"

"లేదమ్మా ఆడు బాగా చదువుతాడు. హిందీలో ప్రవేశపాసయ్యాడు. రేపోమాపో విశారధ (దక్షిణభారత హిందీప్రచారసభ) వెడతాడు. మిగిలిన నా పిల్లలంతా అంతంత మాత్రమే" అని చెప్పడం రవి విని హమ్మయ్య అనుకున్నాడు.

వాస్తవానికి ఆఇంటిలో పబ్లిక్‌పరీక్షలు ఎవరూ పాసయ్యేవారు కారు. ఒక్క రవి మాత్రమే ఏదోలా గట్టెక్కేవాడు.1972 నాటికి పరీక్షలు పాస్‌కావడమే గొప్పగా ఉండేది. ఊరికొక్కడికి ఫస్టు వచ్చేది. అదీ60 శాతం మార్కులే ఎక్కువ.ఇప్పటిలా ర్యాంకులు గోల కన్పించేది కాదు.

***

మేడమ్‌కు ఎవరెవరో ఆవకాయ, వడియాలు ఇస్తుండేవారు. వాటిలో ఎక్కువశాతం రవికి పిలిచి మరీ మీఅమ్మగారికి నేనిచ్చానని చెప్పి ఇవ్వు అని ఇచ్చేది. రవికూడా రోజూ మేడమ్ ఇంటికి వెళ్లి ఆమెకు కావాల్సిన పచారి సామాన్లు ఆమె నెలసరి అరువు కొట్టునుంచి తెచ్చి ఇచ్చేసి కాలేజీకి వెడుతుండేవాడు. ఒకరోజు రవి కళ్లముందే లెక్కలు మాస్టారు మేడమ్‌ను చావచితక కొట్టాడు. రవి బిక్కముఖం వేశాడు. "ఏరా నీఇంటిలో దీనికి ఆశ్రయం ఇస్తావా? ఆరోజు నాకు ఇది దొరికి ఉంటే చంపిపాతరేసే వాడిని.దీనికి మొగుడు మాట ఏమీకాదు.దీనితో నీకేంటిరా పోరాపో!" అని తోసేశాడు.రవి నేలమీదపడిపోయాడు.

అంతవరకు మౌనంగా భరిస్తున్న మేడమ్ రవిని చేరి లేవనెత్తి "ఏయ్ ఏనిమల్‌లా ప్రవర్తించకు.ఈకుర్రాడేం చేశాడు.వీళ్ల నాన్నకు తెలిస్తే నిన్ను విరిచేస్తాడు" అని భర్తతో వాదులాటకు దిగింది.

"ఏరా రవీ మీమేడమ్‌ని అవమానిస్తుంటే నీకు పౌరుషం రాలేదా. నాలుగు ఇచ్చుకోలేకపోయావా?"చిరుకోపంతో అడిగింది.

"ఆయన కూడా మాస్టారేకదా మేడమ్"అని నసిగాడు.

"నో అతడు చదువుకున్నవాడే కానీ, చదువులేని పశువుకంటే ఎక్కువ. అతడిలో చదువు చెప్పే బోధకుడు ఎక్కడున్నాడు? ఎప్పుడూ పామరుడులా తాగితందనాలు ఆడేసరికి సరిపోతుంది" అని కోపంతో ఊగిపోయింది.

ఆమరుసటి రోజునుంచి రవి ఆఇంటికి వెళ్లడానికి భయపడే వాడు. రాకుంటే మేడమ్ ఒప్పుకునేదికాదు.రవితోడుగా చెంచయ్య అనే ఫ్రెండును తీసుకుని వచ్చేవాడు. అక్కడికి పదిహేను రోజుల్లో మళ్లీ మేడమ్ ఇంటిలో భార్యాభర్తల తగవు క్లయిమాక్సులో ఉండగా ఇద్దరు కుర్రాళ్లు వెళ్లారు. వారిని చూడగానే అదిగో నీఅంగరక్షకులు వచ్చారు. మొన్న ఆడిని తన్నాను. ఇప్పుడు ఈకొత్తవెధవని తంతే సరిపోతుంది" అని మీదపడి చెంచయ్యను మెడపట్టుకుని తోశాడు. చెంచయ్య పడిపోలేదు. ఒక్కింతతూలాడు. మాష్టర్‌కదా అని భరించాడు.

మేడమ్‌కు అంతవరకున్న ఓపిక నశించి కుర్రాళ్లమధ్యకు వెళ్లి 'వీరిని అవమానించొద్దు' అని అరిచింది. దాంతో మరింత ఉగ్రుడైపోయి మేడమ్‌ను చావచితకకొట్టడం ప్రారంభించాడు. అప్పుడు చెంచయ్య మాస్టార్‌ని పట్టుకుని విసురుగా నెట్టాడు. తాగి ఉన్నందున ఆపైన సన్నగా పీలగా ఉన్నందున మాస్టారు ఎగిరి గోడకు కొట్టుకుని కిందపడ్డాడు.

"నీస్టూడెంట్సుతో కొట్టిస్తావా?పెద్దఖరీదుకు గూండాలను తెచ్చి నిన్ను కీమా కొట్టిస్తాను.అంతవరకు నిద్రపోను" అని క్షణాల్లో తనబ్యాగ్ సర్దుకుని వెళ్లిపోయాడు.

"పీడా పోయింది. నాచదువుకి, నాకొత్త ఉద్యోగాలకు అన్నిటికి అడ్డు. ఇలాంటి మొగుడు ఉంటేఏమిటి? ఊడితే ఏమిటి? రవీ నీఫ్రెండుని తెచ్చి భలేబుద్ధి చెప్పావు. అయినా మాస్టారు ఎక్కడికి పోడు నాలాగే నాలుగురోజులు ఎక్కడో తగలడి మళ్లీ వస్తాడు. ఇది మామూలే మాకు" అని మెచ్చుకుంది. ఆతరువాత రవి, చెంచయ్య ఇద్దరు కాలేజీకి బయల్దేరారు.

దారిలో చెంచయ్య అర్థంకాక అడిగాడు."రవీ మాస్టారిని నెట్టింది నేనైతే నిన్ను మెచ్చుకుందేంరా మేడమ్."

"నువ్వు చదువులో పూర్ అని, నేను ఫస్టుక్లాస్ స్టూడెంటునని ఆమె నమ్ముతోంది. సెకెండ్ ఇయర్ పబ్లిక్‌పరీక్షలు నెలరోజులున్నాయి. అప్పుడు నామార్కులు చూస్తుంది.నన్ను ఏమంటుందోనని భయంగా ఉందిరా. బికామ్ ఎకనామిక్సు పరమ బోర్. పెద్ద నరకం.నాకు ఒక్కముక్క అర్థంకావడంలేదు. ఆపరీక్ష పోవడం ఖాయం.ఇక ఇంగ్లీషుకూడా గట్టెక్కలేం.మిగతా సబ్జెక్టులు ఏదో పాస్‌మార్కులకే పరిమితం. అప్పుడు నేనేం చెప్పినా ఆమె వినదు, నేనేమిటో తెలిసిపోతుంది తిడుతుంది"

"నువ్వు భయపడకురా! అన్ని పరీక్షలు పోయినా నిన్ను తిట్టదు, నిన్ను వదలలేదురా! ఎందుకంటే నువ్వు ఆమె చేయాల్సిన పనులు చేసిపెడుతున్నావు. నీకారణంగా ఆమె మరిన్ని పరీక్షలకు వెడుతోంది. మేడమ్‌కి ఇంకా ఈచదువులెందుకురా! భార్యాభర్తా ఇద్దరు ఉద్యోగులు. పాలునీళ్లులా కలిసిపోకుండా ఇంకా పరీక్షలకు వెడుతోంది. కొత్త ఉద్యోగాలు అంటూ వెంపర్లాడుతోంది. ఆమె చదివే ఓపికకు మెచ్చుకోవాలిరా!"ఇద్దరు మేడమ్ గురించి చెప్పుకుంటూ కాలేజికి వెళ్లిపోయారు. సెకెండ్‌ఇయర్ పరీక్షలు అయిపోయి రిజల్టు వచ్చాయి రవి అనుకున్నట్టే ఇంగ్లీషు,ఎకౌంట్సు.బి.ఓ.పరీక్షలు తప్పాడు. ఎకనామిక్సు, హిందీ పాస్‌య్యాడు.

మేడమ్ ఏమంటుందోనని నాలుగురోజులు వెళ్లడం మానుకున్నాడు. తర్వాత వెడితే ఆమె తలుపులు తెరిచేదికాదు.తన రిజల్టు చూసి ఆమెకోపంతో ఉన్నట్టుందనుకుని ఏదోఒకటి చెబుదాం అని మరోసారి వెళ్లాడు.లెక్కలసార్ తలుపుతీసి లోపలకి రమ్మన్నాడు.

"ఏరారవీ! చదువులో నీవెక్కడున్నావో నీకుతెలుసా? నువ్వు నన్ను మోసంచేశావు. నీతల్లితండ్రిని మోసం చేశావు. నిన్ను నీవే మోసం చేసుకుంటున్నావు" ఎరుపెక్కిన కళ్లతో అడిగింది.

"సెప్టెంబర్‌ఛాన్సులో ఫస్టు తెచ్చుకుంటాను."

"అలాచేశాక నావద్దకురా!ఒకవేళ చదువు అబ్బకపోతే ఈజన్మలో నీముఖం చూపకు. ఈసారి సాధిస్తాను అని ఏదో చెప్పడంకాదు. ఆరోజు లెక్కలుసార్ నిన్ను తోసేశాడు. ఈసారివస్తే నేనేతోసి తలుపుపెట్టేస్తాను"అనేసి పక్కగదిలోకి వెళ్లిపోయింది.

రవి బిక్కచచ్చిపోయాడు. లెక్కలు సార్ జాలిపడి "ఏరా రవి బాధపడకురా, మేడమ్‌కి చదువు పిచ్చిరా!అదెక్కడ పిచ్చిదై పిచ్చి ఆసుపత్రి పాలవుతుందోనని నేను అడ్డుకట్టలు వేస్తుంటాను. ఆమెమీద ప్రేమ లేకకాదు.చూశావా నిన్ను ఎంతగా అభిమానించిందో! నీరిజల్టు చూశాక నీముఖం చూడడానికి ఇష్టపడడంలేదు. అది చదువులతల్లిరా!" భుజంతట్టి చెప్పాడు.

రవి బికామ్ ఐదేళ్లలో పూర్తిచేశాడు. మేడమ్‌ను కలవాలని ఎప్పుడు ప్రయత్నించలేదు. ఆమెకూడా ఏనాడు ఎవరితో కబురంపలేదు. ఆమెను కలవాలంటే బాగా చదివి ఏదో సాధించాలి. అది తనకు కుదిరేది కాదు. ఇదంతా 36 ఏళ్లక్రితం నేపథ్యం...రవికి ప్రసూనాంబ మేడమ్ ఎప్పటికప్పుడు గుర్తువస్తునే ఉంటుంది. ఇప్పుడు ఆమె ఎక్కడుందో? ఎలాఉందో? తెలియదు!



ఈ బంధం నుంచి బయటపడలేనా!

నాది ఎవ్వరికీ చెప్పుకోలేని వింత సమస్య. అలాగని దాచితే దాగనిది కూడా. నావయసు 28 సంవత్సరాలు. మా అమ్మానాన్నలు రెండు సంవత్సరాల క్రితం చనిపోయారు. ఆ బాధలో నేనుండగానే నా మేనమామ బలవంతంగా కట్నం కోసమని నా కన్నా ఎక్కువ వయస్సుగల అంటే 45 సంవత్సరాల అమ్మాయితో పెళ్లి చేశాడు. మాకు పిల్లలు కలగడంలేదు. పెళ్లయ్యి సంవత్సరంపైనే అవుతుంది. నన్నేంచేయమంటారు? నేను సరిగా సంసారం చేయలేకపోతున్నాను. కట్నం డబ్బులు మామయ్య తీసుకొని నాకీ సమస్యకు మూలకారణం అయ్యాడు. నాకు సలహా ఇవ్వగలరు. విడాకులు పొందవచ్చా తెలుపగలరు.

రంజిత్, కర్నూలు.

మీ సమస్య విచిత్రంగా ఉంది. మీకన్నా వయసులో పెద్ద అని తెలిసి మీరు చేసుకున్నారు. అలా తెలియకుండా మోసం చేసి పెళ్లి చేస్తే మీరు ఒక సంవత్సరం లోపే చెల్లదని కేసు వేయాల్సి ఉంటుంది. కట్నం కోసమే ఈ పెళ్లి చేసుకున్నట్లు కనబడుతోంది. 45 సంవత్సరాల వయస్సులో పిల్లలు అంటే డాక్టర్‌ని సంప్రదించండి. ఫలితముండవచ్చు. మీకు మీ భార్య వయస్సు తప్పగా చెప్పి పెళ్లి చేశారని సహజీవనానికి వ్యతిరేకంగా ఉందంటూ మీరు కోర్టును ఆశ్రయించవచ్చు. విడాకులు పొందవచ్చు కాని అదో సమస్య అయికూచుంటుంది. కావున వైద్యులను ఆశ్రయించి మీ సమస్య పరిష్కరించుకోవడమే మంచిది.

జి.ఎల్. నరసింహారావు
హైకోర్టు న్యాయవాది,
9848994240

నా వాటా నాకు రావాలంటే...

ఇది మాకుటుంబ సమస్య. మేము నలుగురం అన్నదమ్ములం. మా నాన్నగారికి 20 ఎకరాల మాగాణి, 2 ఇళ్లు ఉన్నాయి. ఆయన చనిపోయారు. ఉద్యోగ రీత్యా ముగ్గురం అన్నదమ్ములం వేరే ప్రాంతల్లో ఉంటున్నాము. మా పెద్ద అన్నయ్య మా పెద్ద ఇంట్లో ఉంటున్నాడు. ఇంకో ఇల్లు అతడి ఆధీనంలోనే ఉంది. ఒక రూంలో మా సామాన్లు ఉంటే కూడా అవి తీసివేశాడు. అంటే తనే కబ్జా చేశాడు. వెళ్లి అడిగితే దౌర్జన్యం చేశామని పోలీసు కేసు పెట్టాడు. ఉద్యోగుస్తులమైన మేము పోలీసులకు భయపడి రాజీపడ్డాం. మాగాణి మా చిన్న తమ్ముడి ఆధీనంలో ఉంది. మేము వాటా ఎలా పొందాలో తెలుపగలరు. ఉద్యోగస్తులం కావున పోలీసు కేసులంటే వెనకడుగేస్తున్నాం.

కుమార్, విశాఖ.

మీ తండ్రిగారి పేరిట ఆస్తులు ఉంటే అవి ఆయన తదనంతరం మీ నల్గురికి చెందుతాయి. ఉమ్మడి ఆస్తి అందరిది అవుతుందికానీ ఒక్కరి స్వంత ఆస్తికాదు. మీకు ఉద్యోగ రీత్యా బయట ఉన్న మీరు కూడా మీ అన్న గారితోపాటే సరైన వాటా పొందగలరు. దీంట్లో పోలీసులకు ఎటువంటి సంబంధం లేదు. మీరు సామరస్యంగా పెద్దల ద్వారా అడిగి చూడండి. అతడు ఇవ్వనంటే అప్పడు మీరు న్యాయవాదిని సంప్రదించి కోర్టులో దావా వేయవలసి ఉంటుంది. ఆ ఇంట్లోనే కాకుండా మీ మాగాణిలో కూడా నాలుగు భాగాలు అవుతాయి. అది పోలీసులు పరిష్కరించే విషయం కాదు. కోర్టు వారి పరిధిలోనే ఉంటుంది. సివిల్ కేసు పార్టిషన్ దావా వేయవలసి ఉంటుంది. మీకు మీ వాటా తప్పకుండా వస్తుంది.

మా ఆయన నాకు దక్కాలంటే...

మాది పేదకుటుంబం. పైగా నేను ఏమీ చేయలేని అభాగ్యురాలిని. నాకు న్యాయ సహాయం చేయండి. నాకు పది సంవత్సరాల క్రితం పెళ్లయింది. మా ఆయన కట్నం తీసుకుని ముహూర్త సమయానికి 'నాకు ఈ పెళ్లి వద్దు' అంటూ మారాం చేస్తే బలవంతంగా మూడు ముళ్ళు వేయించారు. ఆరోజు నుండి అడపా దడపా వచ్చి పోతున్నాడు తప్పితే చక్కగా కాపురం చేయట్లేదు. ఇదేమని అడిగితే రానుకుడా రానని మొండికేస్తున్నాడు. పైగా 2 సంవత్సరాల నుండి మా ఇంటికి రాకుండా ఉద్యోగంచేసే ఊరులోనే ఇంకొకామెను పెళ్లి చేసుకొని కాపురముంటున్నాడని తెలిసింది. ఇప్పుడు నా పరిస్థితి పెనం మీది నుండి పొయ్యిలో పడినట్లుంది. నా భర్తను నేను పొందలేనా? సహాయం చేయగలరు. సలహా ఇవ్వగలరు.

వనజ, నిజాంపట్నం.

ఇష్టంలేని పెళ్లిళ్లు చేస్తే ఇలాగే ఉంటాయి. బలవంతం మీద చేసిన పెళ్లి కావున అతడు ఇలా ప్రవర్తించి ఉంటాడు. ఏది ఏమైనా మీకు పెళ్లయింది కావున మీరే ఆయనకు చట్టపరంగా భార్య. ఆ స్థానం ఇంకొకరికి చెందదు. అది చట్ట పరంగా అక్రమ సంబంధంగానే పరిశీలించవలసి ఉంటుంది. తనకు ఎటువంటి హక్కులు ఉండవు. మీరు మీ భర్తగారి మీద మరియు ఆస్తి మీద క్రిమినల్ చర్యలు, బహుభార్యత్వం కేసు పెట్టవచ్చు. మీ భర్తని మీరు కావాలని కోర్టులో కేసు వేయవచ్చు. అంతే కాకుండా మీరు నెలకింత భరణం, కోర్టు కేసుకయ్యే ఖర్చులు మొదలయినవి పొందవచ్చు. మీరు దగ్గరలోని కోర్టువారిని సంప్రదిస్తే ఫీజు లేకుండా న్యాయవాదిని కోర్టు నియమిస్తుంది.

పని పూర్తయినా డబ్బులివ్వరే!

మేము ఒకరి వద్ద సబ్‌కాంట్రాక్టు తీసుకుని కంప్యూటర్ పని (సాఫ్ట్‌వేర్) చేస్తాం. గత సంవత్సరంలో పని పూర్తయినా నేటి వరకు డబ్బులు ఇవ్వకుండా టైంపాస్ చేస్తున్నారు. మేం ఏం చేయాలి? వర్క్ ఆర్డర్ మాత్రమే ఉంది. వేరే ఎటువంటి రశీదులు లేవు. ఎలా?

సంజయ్, జగ్గయ్యపేట.

మీకు ఇచ్చిన వర్క్ ఆర్డర్ మరియు పూర్తి చేసి ఇచ్చినట్లుగా ఆధారాలుంటే మీరు నోటీసు ఇచ్చి కోర్టులో డబ్బుల కోసం దావా వేసుకోవలసి ఉంటుంది. దానికి కనీసం ఇంకో రెండు సంవత్సరాల టైమ్ పడుతుంది. చివరిగా వారిని వ్యక్తిగతంగా కలిసి అడగండి. రానట్లయితే కోర్టును ఆశ్రయించాల్సిందే!

మైదా పూరి పాయసం

కావలసినవి

మైదా పిండి - అర కప్పు, పాలు - 1 కప్పు,
పంచదార - 25 గ్రాములు, నీళ్లు - 1 కప్పు, యాలకులు - 3,
మిరియాలు - కొంచెం, జీడిపప్పు - 5, కిస్మిస్ - కొంచెం,
మిఠాయి రంగు- చిటికెడు, నెయ్యి - 100 గ్రాములు

తయారు చేసే విధానం

మైదా పిండిలో నీళ్లు కలిపి ముద్దగా చేసి కాసేపు నాననివ్వాలి. వుండలు చేసి అప్పడాల పీటమీద పూరీలుగా చేసుకోవాలి. వీటిని పీటమీద త్రిభుజాకారంలో ముక్కలు కోసుకోవాలి. ఈ ముక్కలను నేతిలో పెనంమీద గోధుమ రంగు వచ్చేవరకు వేయించాలి.

నీళ్లు ఒక పాత్రలో మరగనిచ్చి అందులో ఈ పూరీ ముక్కలను వేసి మెత్తగా ఉడికించాలి. ఉడికిన తర్వాత పంచదార వేసి కరగనివ్వాలి. బాగా కరిగిన తర్వాత పాలుపోసి మరగనివ్వాలి. మరుగుతూ ఉండగా మిఠాయి రంగు వేసిన పాలను కలపాలి.

అందులో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, పొడిచేసిన మిరియాలు, యాలకులు వేసి దింపేయడమే. రెండునిమిషాలు మూత పెడితే వాసన పోకుండా వుంటుంది. వేడివేడిగా తాగితే ఈ పాయసం చాలా రుచిగా ఉంటుంది.

అల్లం పకోడి

కావలసినవి

అల్లం - 200 గ్రాములు
సెనగపిండి - అరకిలో
ఉల్లిపాయలు - అరకిలో
పచ్చిమిర్చి - 100గ్రాములు
జీలకర్ర - 2 స్పూన్లు
ఉప్పు - సరిపడా
నూనె - వేయించడానికి సరిపడా

తయారు చేసే పద్ధతి

అల్లం, పచ్చిమిర్చి బాగా కడిగి మెత్తగా దంచి రసం తీయాలి. ఈ రసాన్ని సెనగపిండిలో కలపాలి. ఉల్లిపాయలు కూడా సన్నగా తరిగి దానిలో కలపాలి. జీలకర్ర, ఉప్పు కలిపి ముద్దగా చేయాలి. బాగా కాగిన నూనెలో కొద్దికొద్దిగా చిదిమి వేయిస్తే అల్లం పకోడీ రెడీ.

చికెన్ జంగ్వారీ పలావ్

కావలసినవి

చికెన్-అరకిలో, ఉల్లిపాయలు-2, టమాటాలు-2,
కొబ్బరి చిప్ప-1, పచ్చిమిర్చి-6, దాల్చినచెక్క-చిన్న ముక్క
లవంగాలు-3, సన్నబియ్యం-1గ్లాసు, నూనె-100 గ్రాములు,
కరివేపాకు-1కట్ట, కొత్తిమీం-1కట్ట,ఎండుమిర్చి-2, వెల్లుల్లిపాయ-1
పసుపు-చిటికెడు, ఉప్పు-తగినంత, జీడిపప్పు-50గ్రాములు

తయారు చేయు విధానం

చికెన్ ముక్కలను కోసి కడగాలి. ఉల్లిపాయ, పచ్చిమిర్చి, టమాటాలను ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. మసాలా ముద్దను తయారు చేసుకోవాలి. బాండీలో నూనె వేసి కాగాక అందులో ఉల్లిపాయ, టమాటా, పచ్చిమిర్చి ముక్కలను ఎర్రగా వేపాలి. అందులో మసాలా వేసి నీళ్లుపోసి ఉడికించాలి. ఎసరు బాగా కాగాక అందులో బియ్యం, ఉప్పు వేసి కొంచెం పలుకుగా ఉడికాక కొబ్బరి పేస్టను, ఉడికించిన చికెన్ ముక్కలను వేసి కలియబెట్టాలి. చివరిగా కొత్తిమీర, కరివేపాకును చిన్నముక్కలుగా చేసుకుని పైన చల్లితే చాలు. చికెన్ జంగ్వారీ పలావ్ రెడీ.



పెసరపప్పు పచ్చడి

కావలసినవి

పెసరపప్పు-200 గ్రాములు,
జీలకర్ర-3 టీస్పూన్లు,
ఉప్పు, పసుపు- తగినంత,
నూనె- 4 స్పూన్లు,
ఎండుమిర్చి-10

తయారు చేయు విధానం

ముందుగా పెసరపప్పు నానబెట్టి వుంచుకోవాలి. బాణిలిలో కొంచెం నూనె వేసి ఎండుమిర్చి వేపాలి. ఈ ఎండుమిర్చికి పసుపు, ఉప్పు, చేర్చి మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. ఎండుమిర్చి ముద్దలో నానిన పెసరపప్పు వేసి మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. చివరగా జీలకర్ర, కొంచెం నిమ్మరసం కూడా వేసి ఇంకొకసారి రుబ్బాలి. ఈ పచ్చడికి పోపు తాలింపు వేసుకొని వడ్డించవచ్చు. వేడివేడన్నంలో రెండు నేతిబొట్టు వేసుకొని ఈ పచ్చడితో తింటే అదిరిపోతుంది.

కొత్త పుస్తకాలు

మా మంచి తెలుగు కథ

ఈ సంపుటిలోని వ్యాసాలు ఆంధ్రభూమి సచిత్ర వార పత్రికలో "కథా సుధ" శీర్షిక ద్వారా పాఠకులకు ధారావాహికగా పరిచయం అయినవే... 128 వారాలు - ఈ వ్యాస పరంపరను కోడూరి శ్రీరామమూర్తి రాశారు. వీటిలో దాదాపు 70 కథలు - కథకుల గురించి 'క్లుప్తం'గా ఈ సంపుటి రూపంలో విశాలాంధ్రవారు ప్రచురించారు. ఈ వ్యాస సంపుటిలో వెనుకటి తరం కథకులపై రాసిన వ్యాసాలు తక్కువ సంఖ్యలోనూ మలితరం కథకుల కథలపై రాసిన వ్యాసాలు అధిక సంఖ్యలోను దర్శనమిస్తాయి. మతమా? నీ విలువెంత? "గురజాడ" (పేజీ135), అంతరాత్మ "సాదుం జయరాం(పేజీ95)" మనదేశ ప్రధానిగా పనిచేసిన బహుభాషాకోవిదుడు పి.వి. నరసింహారావు రాసిన "రామవ్వ (కథ పేజీ41), కా.రా రాసిన ఆర్తి (పేజీ.38), చలసాని ప్రసాద రావు "రెడ్ టేపిజమ్" (పేజీ21), పెళ్లానికి ప్రేమ లేఖ- రచన రంగనాయకమ్మ (పేజీ 3) అవాస్తువికత-"సింగమనేని" (పేజీ103), తోడు - "ఓల్గా" (పేజీ119), మనిషి లోపలి విధ్వంసం "అల్లం రాజయ్య" (పేజీ143), కుంటేలు గాడి కథ "పులికంటి కృష్ణారెడ్డి" (పేజీ157), కాళోజీ కథలు (పేజీ101), మనసుకు ఆనందాన్ని కలిగించేది (పేజీ5, రచన-చాసో), ప్రజాస్వామ్య ప్రహసనం "కేతు విశ్వనాథ రెడ్డి (పేజీ35), ఊరబావి (ఇనాక్ రచన, పేజీ50), నగ్నముని "విలోమ కథలు" (పేజీ56), పురాణం వారి 'నీలి" కథ (పేజీ77), బందీ "బియస్.రాములు (పేజీ 89), ఆఖరి అయిదు నక్షత్రాలు అబ్బూరి ఛాయాదేవి (పేజీ133), గోపీచంద్ "ఆపద్బాంధవ్యాలు" (పేజీ1), మిధునం "శ్రీరమణ" ముత్యాల మనసు -ఇల్లిందుల సరస్వతీ దేవి (పేజీ80), ఇంకా కరుణ కుమార, మునిమాణిక్యం, వీరాజీ, భరాగో, ముళ్ళపూడి , తిలక్, చలం, మాలతీ చందర్, పతంజలి, స్మైల్, బీనాదేవి, బందారు అచ్చమాంబ, కవన శర్మ, మా గోఖలే, మధురాంతకం నరేంద్ర, కేశవరెడ్డి, నవీన్, చిలుకూరి దేవపుత్ర, కాలువ మల్లయ్య, పులికంటి కృష్ణారెడ్డి, గౌరీనాయుడు, ఫణికుమార్" గోదావరి కథల (పేజీ 172) ప్రాథమిక పరిచయం క్లుప్తంగా ఈ సంపుటిలో అందించారు. 1937లో భారతి సాహిత్య పత్రికలో ప్రచురణైన "పోలయ్య"కథ. దాని రచయిత కరుణ కుమార. ఈ కలం పేరుతో కథలు రాసిన కందుకూరి అనంతం(1901-1956) నేటి సమకాలీన పరిస్థితులకు అద్దం పడుతోంది. దళిత కులాల దయనీయ స్థితి, అంటరాని తనం - అగ్రజాతుల అహంకారం, దౌర్జన్యాలు... తెలయజెప్పే కథ ఇది. మతాలు... మతలబులు... శైవులు... వైష్ణవుల విరోధాలు... మత మార్పిడులు..గురించి గురజాడ రచించిన ఐదు కథల్లో ఒకటైన దేవుడు చేసిన మనుషుల్లారా మనుషులు చేసిన దేవుళ్లారా మీ పేరేమిటి? (కథ పేజీ9), ఆచంట శారదాదేవి "అమ్మ" కథ (పేజీ62), 1899లో కట్టమంచి రామలింగారెడ్డి రాసిన "ముసలమ్మ మరణం" కావ్యం గుర్తుకు తెచ్చేలా మహేంద్ర రాసిన "ముసలమ్మ మరణం" కథ (పేజీ160), సీమ నేపథ్యమే - త్యాగంతో కూడిన కథే... అప్పలనాయుడు "ప్రత్యామ్నాయం" కథ (పేజీ189), ఇలా వందేళ్ల తెలుగు కథా సాహిత్యంలో ఆణిముత్యం లాంటి కథల్ని 70 దాకా ఎంపిక చేసి పరిచయం చేసిన శ్రీరామమూర్తి గారి కృషి ప్రశంసనీయం.



మా మంచి తెలుగు కథ
(కథా పరిచయ వ్యాసాలు)
రచన : కోడూరి శ్రీరామమూర్తి
పేజీలు : 194, వెల : 100రూ,
ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. బ్యాంక్ స్ట్రీట్ , హైదరాబాద్- 500001.

తంగిరాల చక్రవర్తి

తెలుగు వ్యాకరణం



తెలుగు వ్యాకరణం
రచన : ఆకెళ్ళ రాఘవేంద్ర
వెల : రూ.60/- పేజీలు : 193
ప్రతులకు: ప్రజాశక్తి అన్ని ప్రముఖ శాఖలు.

మనిషి తన 'మానవుడు' మార్క్ గుర్తింపు పొందింది భాషను ఉపయోగించే గుర్తింపు పొందినప్పటి నుండి మాత్రమే.

భాష సంస్కృతికి పునాది. అది లేనిదే ఏ విద్యను నేర్చుకోవడం నేర్పడం కూడా వీలుపడదు.

పూర్వం పక్షులూ జంతువులూ మాట్లాడేవని 'పంచతంత్రం' కథలు టీవీ బుల్లితెర మీద చూసే చిన్నారులు నమ్ముతారు. అది నిజంకాదు. మనుష్యులే మనసులోని భావాలను వెల్లడించుకోవడానికి సాధనంగా భాషను అభివృద్ధి చేసుకున్నారంటే చిన్నారులు ఒక పట్టాన నమ్మరు. అయితే భాషకు సౌందర్యాన్ని ఆపాదించిన 'వ్యాకరణ శాస్త్రం' మన ముందు ఉంటే ఒక పట్టాన దాన్నీ మనం (!) జీర్ణించుకోలేము. వ్యాకరణం అనే పదం మొట్టమొదటి సారి 'గోపథ బ్రాహ్మణం'లో తర్వాత 'ముండకోపనిషత్'- 'రామాయణం' లో ప్రయోగించబడింది. వి+ఆ+కరణం అంటేనే వ్యాకరణం. పతంజలి గారు 'మహాభాష్యం'లో వ్యాకరణం తాలూకు వింతలూ శాస్త్రీయ పద్ధతిలో వెల్లడించారు.

సంస్కృత భాషలో వ్యాకరణం 'పాణిని' రచన. ఆయన రచించిన 'అష్టాధ్యాయి' క్రీపూ 6వ శతాబ్దం నాటిది. ఈజిప్టులోని చిత్రలిపి నేటిదాకా మార్పులు చేర్పులతో 'వర్ణమాల' లా రూపుదిద్దుకున్నది. భారతీయ వ్యాకరణ శాస్త్ర సంప్రదాయంలో పాణిని, కాత్యాయనుడు, పతంజలి 'మునిత్రయం' తెలుగు భాషలో తొలి వ్యాకరణం సంస్కృతంలో వుందంటే ఎందరు విశ్వసిస్తారనీ? 11వ శతాబ్దంలోని నన్నయ్య 'ఆంధ్రశబ్ద చింతామణి' ఎందరికి తెలుసు?

భాషా సూత్రాలు, వర్ణాలూ, ధ్వనుల కలయిక, అలంకార శాస్త్రం, గుణాలూ, క్లిష్టమైన భాషా వైవిధ్యం ఉన్న విషయం. అయినా విడమర్చి చెప్పిన ఆకెళ్ళ రాఘవేంద్ర అభినందనీయులు.

డా॥ జె.పి వైద్య.



బి.ఎస్. రాములు
బతుకు పోరు నవల
పల్లా మాలతీ చంద్ర
వెల : 80/-, పేజీలు :176,
ప్రతులకు :పల్లా మాలతి చంద్ర కేరాఫ్ ముక్కు కాశీహౌస్, పోస్ట్ కనిగిరి, ప్రకాశం జిల్లా -523 230



భలె భలె...

మూగజీవాలతో మన దోస్తానా ఈనాటిదా! తరతరాల నుంచీ సాగుతోంది. మనం ఎప్పుడో కొన్ని వేల సంవత్సరాల క్రితం అడవుల్లో ఆకులు చుట్టుకొని తిరిగే రోజులనుంచే జంతువులు, పక్షులతో స్నేహం చేస్తున్నాం. ఇదిగో ఈ తరం పిల్లలు కూడా తమ తాతముత్తాతల్లాగా ఎంచక్కా జంతువులతో ఎలా కలిసిపోయారో చూడండి. ఏమాత్రం భయపడకుండా హాయిగా వాటితో ఆడుకుంటూ... వాటి పక్కనే నిద్రపోతూ... కులాసాగా ఫొటోలకు ఫోజిచ్చారు. ఇవన్నీ చూశాక మీక్కూడా అలాగే ఫొటో దిగాలనిపించినా ఆశ్చర్యంలేదు.





పౌరం

అనగనగా ఒక పంది. దానికి చాలాకాలం పిల్లలు కలగలేదు. ముసలిదయ్యాక మూడు పిల్లలు పుట్టాయి. వాటిని ఎంతో గారాబంగా సాకింది. కొద్దిగా పెద్దయ్యాక...వాటిని పిల్చి "నా బంగారు పాపలూ! మీరు ఇంక సొంతంగా బతకాల్సిన సమయం వచ్చింది. మీరు బయటికి వెళ్లి ఆహారం సంపాదించుకొని జీవించాలి. ఇవాళ మీకు కొద్దిగా ఆహారం మూట కట్టి ఇస్తున్నాను. అయితే మీ గురించి పూర్తి జాగ్రత్త మీరే వహించాలి" అంటూ జాగ్రత్తలు చెప్పి సాగనంపింది. మూడూ మూడు దారుల్లో నడక సాగించాయి. మొదటి పందిపిల్లకు ఓ మనిషి కనిపించాడు. అతని నెత్తిమీద గడ్డి వుంది. అత్ణ్ణి అడిగి గడ్డి తీసుకొని...ఇల్లు కట్టుకొంది. ఇదంతా ఒక నక్క కనిపెట్టి ...ఎలాగైనా దాన్ని తినేయాలనుకుంది. పందిపిల్ల ఇంటి తలుపు తట్టి లోపలికి రానివ్వమంది. పంది పిల్ల అందుకు ఒప్పుకోలేదు. దాంతో నక్క గట్టిగా ఊది ఇంటిపైకప్పంతా పోగొట్టింది. పంది పిల్లను నోట కరుచుకొని తన ఇంటికి తీసుకెళ్లింది. రెండవ పందిపిల్లకు ఓ వ్యక్తి కనిపించాడు. అతను పల్చపాటి చెక్కలు తీసుకెళుతున్నాడు. వాటిని అడిగి తీసుకొని ఇల్లు కట్టుకుంది. నక్క ఇదంతా చూసింది. ఈ పందిపిల్లను కూడా ఎలాగైనా ఇంటికి తీసుకెళ్లి తినాలనుకుంది. వెంటనే ఆ ఇంటి తలుపు తట్టి తనను లోపలికి రానివ్వమంది. అందుకు పందిపిల్ల ఒప్పుకోలేదు. దాంతో గాట్టిగా నోటితో ఊది పైకప్పు ఎగరగొట్టింది నక్క. తర్వాత రెండవ పందిపిల్లను కూడా నోట కరుచుకొని ఇంటికి తీసుకెళ్లింది. మూడవ పంది నడుస్తూ వుండగా ఒక వ్యక్తి ఇటుకల బండి తీసుకెళుతూ కనిపించాడు. అత్ణ్ణి అడిగి ఇటుకలు తీసుకొని ఇల్లు కట్టుకుంది. అందులో చక్కగా నివాసం వుండసాగింది. నక్క ఈ విషయం కూడా కనిపెట్టింది. ఎలాగైనా ఈ పందిని కూడా తన ఇంటికి తీసుకెళ్లి తినాలనుకొంది. అందుకే దానితో స్నేహం చేయాలనుకొంది. అనుకున్నదే తడవుగా కిటికీ దగ్గరకెళ్లి దానితో స్నేహం చేయాలనుందని, లోపలికి రానివ్వమని అడిగింది. అది కుదరదంది. నక్క ముందు నిరుత్సాహపడినా... తర్వాత తేరుకొని తనకు తెల్సిన యాపిల్ పళ్ల తోట వుందని అక్కడ బోలెడన్ని పళ్లు వుంటాయని రమ్మంది. వస్తానని చెప్పినా నక్కకు చెప్పిన సమయానికి ముందే తోటకు వెళ్లి యాపిల్ పళ్లు తెచ్చుకుంది పందిపిల్ల. అలా రెండు మూడు సార్లు జరిగేసరికి నక్కకు కోపం వచ్చింది. ఎలాగైనా పందిపిల్లను చంపి తినాల్సిందేననుకుంది. ఓరోజు పందిపిల్ల ఇంటి పైకప్పు ఎక్కి పొయ్యి గొట్టంలోంచి లోపలికి దూరాలనుకుంది. కానీ ఇదంతా పందిపిల్ల కనిపెట్టేసింది. వెంటనే పొయ్యి వెలిగించి మాంచి మంట పెట్టింది. దాని మీద పెద్ద బాన పెట్టి నీళ్లు మరగకాచేసింది. ఇదేమీ తెలియని నక్క పొగగొట్టంలోంచి లోపలికి దూకింది. ఏముంది వచ్చి వేణ్ణీళ్ల బానలో పడి చనిపోయింది. అప్పుడు పందిపిల్లకు తన తోబుట్టువులు ఎక్కడ వున్నారోనన్న దిగులు పట్టుకుంది. వెంటనే నక్క మీద అనుమానం వచ్చి.. దాని ఇంటికి వెళ్లి చూసింది. అక్కడ ఒక గదిలో కట్టేసి వున్నాయి. వెంటనే తలుపుతీసి వాటిని రక్షించి ఇంటికి తీసుకొచ్చింది. తర్వాత అవి సంతోషంగా కలిసి జీవించాయి.